ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 23, జనవరి 2025 16 పేజీలు



# అర్హులందరికీ పథకాల లబ్ది

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు

అది ప్రాథమిక జాబితా మాత్రమే

అర్హుల జాబితా కాదు కలెక్టర్

నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2వ పేజీలో...

# గ్రామసభల్లో.. గందరగోళం!

తమ పేర్లు రాలేదని ఆందోళనలు

ఈనెల 26 నాటికి లబ్దిదారుల జాబితా తేలుతుందా..!



2వ పేజీలో...

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఇందిరమ్మ గ్రామసభలు జిల్లాలో గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి.. కారేపల్లి మండలం గాంధీ నగరంలో లబ్దిదారులు ఒకరిపై ఒకరు చేయి చేసుకున్నారు .. ఒకరిపై కేసు కూడా నమోదయింది... ఇక గుండ్రాతి మడుగు గ్రామంలో లబ్ధిదారులు టెంట్ కింద పడేశారు... ఈనెల 26 నుంచి 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది... అయితే 26 నాటికి నిజమైన లబ్ధిదారుల జాబితా సిద్ధం కావాల్సి ఉంది... ఆ జాబితా గ్రామసభల ద్వారానే జరగాలి... కానీ తొలి విడత లబ్ధిదారులను తేల్చేందుకు ఇక మిగిలింది రెండు రోజులే... అయితే గ్రామ సభలు జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న వారు 26 నాటికి తొలి జాబితా సిద్ధం చేయటం సాధ్యం కాకపోవచ్చు అని అంటున్నారు... ఈ గ్రామసభల నిర్వహణ అధికారులకు సైతం కత్తి మీద సాములా తయారైంది.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలవుతున్న గ్యారెంటీ లతో పాటుగా ఈనెల 26 నుంచి మరో నాలుగు సంక్షేమ పథకాల అమలును ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది . పథకాల అమలుకు సంబంధించి నిధులు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వం కార్యాచరణ పూర్తి చేస్తుంది. అయితే ప్రధానంగా నాలుగు సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ముఖ్యమైనది. ఆ ప్రక్రియ ఈనెల 26 నాటికి పూర్తి చేసి పథకాలను తొలి విడత ఎంపికైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో జరగాల్సి ఉండటంతో ఆయా గ్రామసభలు ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ప్రతి గ్రామంలోనూ రసాభాసగా గందరగోళంగా సాగుతున్నాయి.



2వ పేజీలో...

# ప్రజలు భయాందోళన చెందవద్దు

అర్హులైన అందరికి పథకాలు అందుతాయి

రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, జనవరి 22 ప్రభాతవార్తః

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసే గ్రామసభలను కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను భయాంధోళనకు గురి చేసేందుకు, దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఎవ్వరి మాటలు ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబందాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# మావోయిస్టు శిక్షణా శిబిరం.. కూల్చివేత



2వ పేజీలో...

## కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ స్మారక స్థూపం ధ్వంసం

చర్ల: జనవరి 23,(ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పెద్ద బట్టిగూడెంలో గల మావోయిస్టుల శిక్షణ శిబిరాన్ని భుదవారం భద్రతా బలగాలు ద్వంసం చేసారు. దండకారణ్యంఖదలో మావోయిస్టుల లక్ష్యంగా నిత్యం కూబింగ్ చేపడుతున్న భద్రతా బలగాలు మావోల స్థావరాలు శిక్షణ శిబిరాలనే లక్షం చేసుకొని ముందుకు సాగుతున్నారు. బట్టిగూడెం గ్రామంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ స్మారక స్థూపాన్ని కూల్చివేసారు. దండకారణ్యంలో

# ఆయిల్‌ఫెడ్ అక్రమాలపై సిబిసిఐడి విచారణ జరపాలి

కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం

నపుంసక దిగుమతుల నిగ్గు తేల్చాలి

రిటైర్డ్ ఉద్యోగి సలహాలే కొంపముంచాయి

చిరు ఉద్యోగులను బలితీసుకున్నారు

తిమింగలాలను వదిలి చిన్న చేపలను పట్టారు

ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ సొసైటీ నేతలు



8వ పేజీలో...

సత్తుపల్లి జనవరి 22 ప్రభాతవార్త

దేశానికి రైతే వెన్నుముక అని చెప్పుకుంటున్న నేటి తరుణంలో అలాంటి రైతన్నను నిలువునా ముంచడానికి నపుంచక పామాయిల్ (విత్తనాలు) మొక్కలు తెచ్చి మోసం చేయటానికి ఆయిల్ పెట్ సిద్ధమవుతున్న తీరును పత్రికలు

# పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త




16వ పేజీలో...

## గ్రామసభలు గందరగోళం!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద గ్రామీణ వ్యవసాయ కూలీలు అర్హులు కాగా లబ్దిదారుల జాబితాలో వారి పేర్లు ఉండటం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి నెలలో 20 రోజులు పని దినాలు పనిచేసే ఉండాలని నిబంధనలు ఉన్నాయి. అయితే గ్రామాల్లో అనేకమంది జాబ్ కార్డు పొందినప్పటికీ ఉపాధి కూలీకి వెళ్లకుండా ఇతర వ్యవసాయ పనులకు పొలాల్లో పనిచేసేందుకు వెళ్లే వారి సంఖ్య కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. ఆ కారణంగానే లబ్దిదారుల జాబితాలో ఉపాధి కూలీకి నెలలో 20 రోజులు వెళ్లిన వారి వరకే ఎంపికైన లిస్టులో పేర్లు వచ్చి ఉండవచ్చు. మిగిలిన వ్యవసాయ కూలీల పేర్లు ఆ జాబితాలో కనిపించకపోవడంతో వారు ఆందోళనకు దిగుతున్నారు సెంటు భూమిలేని నిజమైన వ్యవసాయ కూలీల మేము ప్రభుత్వం మా కోసం పెట్టిన ఈ పథకం మాకు రాకుండా చేస్తున్నారంటూ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇక మరో కీలకమైన అంశం రేషన్ కార్డుల జారీ రేషన్ కార్డుల విషయంలో కూడా అర్హులకు కాకుండా మంజూరు చేస్తున్నారని అనేకమంది అర్హులకు ఆ జాబితాలో చోటు లభించలేదని ఆందోళనకు దిగుతున్నారు. మధిర నియోజకవర్గంలోని ఇల్లూరి గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల పేర్లు సైతం లబ్దిదారుల జాబితాలో కనిపించకపోవడంతో మహిళలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఇక కారేపల్లి మండలం గాంధీ నగరం పంచాయతీ పరిధిలో జరిగిన గ్రామసభలో వాగ్వాదంతో పాటుగా ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం గ్రామసభలో నిరసన పరాకాష్టకు చేరింది. ఈ సంఘటనలో ఈసా వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదైనట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే కొనిజర్ల మండలం గుండ్రాతి మడుగు గ్రామంలో లబ్దిదారులు నాలుగు పథకాలకు సంబంధించిన జాబితాలో తమ పేర్లు రాలేదని అన్ని అర్హతలు ఉన్న వారికి కాకుండా అనర్హుల పేర్లు కనిపించాయి అంటూ ఆగ్రహానికి లోనై అక్కడ ఏర్పాటు చేసిన టెంటును కింద పడి వేశారు. ముదిగొండ మండలంలో గ్రామసభ జరుగుతుండగానే లబ్దిదారులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే సభ నుంచి అధికారులు వెళ్లిపోయారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలో తమ పేరు ఎందుకు లేదని ఇలా అన్యాయంగా ఎలా ఎంపిక చేస్తారంటూ లబ్దిదారులు అధికారులు నిలదీస్తుండగా వారికి ఏదో ఒకటి చెప్పే ప్రయత్నంలో ఆ జాబితా తాము తయారు చేయలేదని పైనుంచి వచ్చిందంటూ సమాధానాలు చెప్పడం కూడా వినిపిస్తోంది. చిన్న మునగాల గ్రామసభలో పెట్టిన లబ్దిదారుల జాబితాలో ఎనిమిది ఎకరాల పొలం ఉన్న ఒక ఓసి వర్గానికి చెందిన రైతుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అసలు ఇల్లు లేని పేదవాళ్ళ పేర్లు ఆ జాబితాలో రాలేదని ఈ ఎంపిక అస్తవ్యస్తంగా ఉందంటూ గ్రామస్తులు నిరసన తెలిపారు. తమ పేర్లు రాలేదంటూ ఆందోళన చేస్తున్న ప్రజలకు అధికారులు లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు .ఆ మేరకు లబ్దిదారులు కూడా దరఖాస్తు చేసుకోగా వాటిని ఆన్లైన్ చేస్తున్నారు .

**సంక్షేమ పథకాలపై కోటి ఆశలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయబోతున్న పథకాల పట్ల ప్రజలు అత్యంత ఆసక్తితో , ఆశతో ఉన్నారు. ఇప్పటికే ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఫ్రీ బస్సు, 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు, రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా మిగిలిన హామీలన్నీ అమలు చేస్తుందని ప్రజలు నమ్ముతున్నారు. ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా ఈనెల 26 నుంచి ఈ నాలుగు అమలు చేస్తున్నామని ప్రకటించడంతో అవి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని నమ్మకం ప్రజలకి ఏర్పడింది. అందుకే లబ్దిదారుల జాబితాలో పేరు వచ్చినవారు కచ్చితంగా తమకు ఆ పథకాల అందుతాయని ఆశతో ఉండగా ఆ జాబితాలో పేరు రాకపోతే నష్టపోయామని బాధతో లబ్దిదారులు అధికారుల నిలదీస్తూ నిరసనలకు దిగుతున్నారు. అయితే జాబితాలో పేరు రానంత మాత్రాన పథకం మీకు దక్కదనే ఆందోళన అవసరం లేదు, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరం సాగుతూ ఉంటుందని అధికారులతో పాటు మంత్రులు కూడా ప్రజలకు భరోసా ఇస్తున్నారు. అయినప్పటికీ లబ్దిదారులు ఆందోళనలకు గురై నిరసనలకు దిగుతున్నారు. ఇది ఇలా ఉంటే లబ్దిదారుల ఎంపికకు ఆరు గ్యారెంటీల అప్లికేషన్లు ప్రామాణికంగా తీసుకు ంటున్నారా, లేక ఇటీవల కులగణన కోసం చేసిన సర్వేను ప్రామాణికంగా తీసుకు ంటున్నారా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వలేక పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## రెండవ రోజు 21 నుంచి 41 డివిజన్లో వార్డు సభలు

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 22 ప్రభాత వార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మంగళవారం 1 నుంచి 20 డివిజన్లో బుధవారం 21 నుంచి 41 వార్డుసభలు ఏర్పాటు చేయడం జరిగినది ఈ వార్డు సభల్లో స్పెషల్ ఆఫీసర్ ఉంచి ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు లబ్దిదారుల జాబితాని డివిజన్ వారీగా ఆ డివిజన్లో తెలియజేసి లబ్దిదారుల లిస్టులో లేని వారిని మరల ఇంద్ర మహిళల కోసం రేషన్ కార్డ్ కోసం దరఖాస్తుల సేకరణ చేయడం జరుగుతుంది నిన్న ఏర్పాటు చేసినటువంటి వార్డు సభల్లో ఎవరైతే దరఖాస్తులు ఇవ్వటానికి అందుబాటులో లేని వారి కోసం ఈరోజు ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించారు. వార్డు సభల్లో కులగణన సర్వేలో పేర్లు లేవని,ఇందిరమ్మ ఇల్లు, వంటి పథకాలు పేదలకు దక్కడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరఇండ్ల లిస్టులో సంపన్నుల పేర్లు ఉండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన సామాన్యునికి అవకాశం కట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 26న చేపట్టే తుది జాబితాలోనైనా పేదలకు అవకాశం కల్పించాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను విన్నవించుకోవడం జరిగింది.

## మావోయిస్టు శిక్షణ శిబిరాన్ని కూల్చివేసిన భద్రతా బలగాలు

(మొదటి పేజీ తరువాయి..)



మావోయిస్టుల డెన్ లు ఒక్కొక్కటిగా నేలకూలుతున్నాయి.ఇటీవల బీజాపూర్ జిల్లాలోని తిమ్మిరాల కోమటిపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టుల నిర్మించిన సొరంగాన్ని భద్రతా బలగాలు కూల్చివేసాయి.భద్రతా బలగాలకు మావోయిస్టుల పోరు ఉధృతం కావడంతో అటవి ప్రాంత గ్రామాలలో మరింత అలజడి నెలకొంది.

## అర్హులందరికి పథకాల లబ్ది

**ఖమ్మం, జనవరి 22, ప్రభాత వార్త:**

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. .ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం



అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు భయాందోళన చెందవద్దు..

(మొదటి పేజీ తరువాయి..)

అర్హులైన చివరి లబ్దిదారుడికి కూడా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మూటాపురం గ్రామంలో రూ.20.4లక్షలతో నిర్మించిన సిసిరోడ్లు, రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో రూ.20లక్షలతో, అప్పలనర్సింహాపురంలో రూ.30లక్షలతో, కట్టుకాచారంలో రూ.20లక్షలతో నిర్మించిన సిసిరోడ్లకు ఆయన ప్రారంభోత్సవాలు చేసారు. అలాగే, కొర్లగూడెంలో రూ.15లక్షలతో, కోనాయిగూడెంలో రూ.20లక్షలతో, కొంగరలో రూ.15లక్షలతో, బుద్దారంలో రూ.20లక్షలతో చేపట్టిన సిసిరోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చేసుకున్న శంకుస్థాపనలతో కలిపి సిసిరోడ్ల పనులు పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించుకున్నామని, ఇంకా ఒకటి, రెండు రోడ్లు ఉన్నా మంజూర్ చేసుకుని పూర్తి చేసుకుందామని ఆయన చెప్పారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం అమలు చేసే నాలుగు నూతన పథకాలకు సంబంధించి గ్రామసభలు కూడా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అర్హులై ఉండి పేర్లు రాని లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. అర్హులై ఉండి ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు

ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనే చిత్తశుద్ది రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, ఎవరి మాటలు నమ్మవద్దని ఆయన చెప్పారు. రేషన్కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అనర్హులు ఎవరైనా ధరఖాస్తు చేసుకుంటే విచారించి వెంటనే తొలగిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, ఆర్డివో నర్సింహారావు,వ్యవసాయశాఖ ఏడి సరిత, పిఆర్ ఈఈ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, సిపిఐ రాష్ట్ర నాయకుడు బాగం హేమంతరావు, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు ఎంబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, రాయపూడి నారాయణరావు, రావెళ్ళ కృష్ణారావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, పెంటమళ్ళ పుల్లమ్మ, జంగం లక్ష్మీనారాయణ, ఆరెకట్ల గురవయ్య, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, యెనికె జాకిరామయ్య, మన్నె నగేష్, బచ్చలకూరి నాగరాజు, కందిమళ్ళ హరిబాబు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, కడియాల నరేష్, గుడిమళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అమెరికాలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు

## ప్రభుత్వ గ్రామసభలపై వెలువెత్తుతున్న నిరసనలు

*మధిర జనవరి 22 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పాలనలో పదేళ్ల కాలం ఎదురుచూపులకు గురైన పేద మధ్యతరగతి ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో తమ కల నెరవేరుతుంది అన్న ఆశలకు ప్రస్తుత ప్రభుత్వ తీరుతో విస్మయం చెందుతూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్న పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన సంక్షేమ పథకాలు ఐన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం ప్రజా పాలన, సమగ్ర కుటుంబ కులగణన సర్వే నివేదికల తో తయారు చేసిన అర్హుల జాబితాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే విధంగా మారాయి. ఇప్పటికే ఆర్థిక వెసులుబాటు తో పాటు అన్ని రకాలుగా స్థితిమంతులుగా ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుందన్న ఆందోళన కొనసాగగా, ఇదే అంశంపై గత ప్రభుత్వం స్పష్టమైన అంచనాకు రాక రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై మీనమేశాలు లెక్కపెట్టింది. ఇది వ్యూహాత్మకంగానే గత ప్రభుత్వం చేపట్టగా, ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించడంతోపాటు సర్వే నిర్వహించింది. క్షేత్రస్థాయి నుండి ఉన్నత స్థాయి



వరకు అధికార యంత్రాంగం కనుసనల్లో జరిగిన ఈ ప్రక్రియ గత పాలన కంటే మరింత నష్టకరమైన రీతిలో అర్హుల ఎంపికపై నివేదిక రూపొందించిందని ప్రస్తుత గ్రామసభల పరిస్థితిని చూస్తే వెల్లడవుతుంది. పేదోడి ఇంటి కలను సహకారం చేసే ఇందిరమ్మ పథకాన్ని తమ బ్రాండ్ గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ అర్హుల లబ్ధిదారుల ఎంపికలో పూర్తిస్థాయిలో ఫెయిల్ అయిందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు, ప్రత్యక్షంగా ఇంటింటి సర్వేలు నిర్వహించిన ఎనిమరేటర్ల ఆన్లైన్ క్షేత్రస్థాయి నివేదికలకు భిన్నంగా ఇందిరమ్మ లబ్ధిదారుల అర్హుల జాబితాను ప్రకటించడం గ్రామసభల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. మధిర పట్టణం పరిధిలో అమెరికాలో ఉన్న వారితోపాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారికి, లక్షల రూపాయల్లో పెన్షన్లు పొందుతున్న వారికి, ఉద్యోగులకు కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మండ్ల అర్హుల జాబితాలో ప్రథమ స్థానం లభించడం ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు నిదర్శనంగా మారింది. అన్ని హంగులు ఉన్నవారు అర్హులే అయితే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేదలకు అందేదెప్పుడన్న ప్రశ్నలు ప్రతి గ్రామ సభలో వెలువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఆన్లైన్ చేసిన నివేదికలో ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులకు స్థానం లభించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఏ మైలేజీ కోసం అయితే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రకటించిందో ఆ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికే రానున్న స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి తీవ్ర నష్టాన్ని మిగిల్చే దిశగా మారాయని రాజకీయ పార్టీలు ప్రజలు బహిరంగ విమర్శలు చేయడం కనిపించింది. ఇందిరమ్మ గృహాలతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులు ఎంపిక సంబంధించి ప్రామాణికంగా ఉన్న రేషన్ కార్డు ను పరిగణలోకి తీసుకోకపోవడం జరిగిందని తెలుస్తుండగా, అసలు ఈ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కోసం ఉపయోగించిన సాఫ్ట్వేర్ తో పాటు సిబ్బంది చేతివాటం రాజకీయ నాయకుల ప్రభావం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి పూడ్చలేని నష్టాన్ని వ్యతిరేకతను అంటగట్టిందని చెప్పవచ్చు. తూతూ మంత్రంగా సాగుతున్న గ్రామసభలు అధికారుల అర్హుల జాబితాల నివేదికలు తప్పులు తడకగా మారగా, తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని అధికారులు చెప్పడం కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం వలన ప్రయోజనం శూన్యమని, ఇప్పటికే అన్ని విధాలుగా సర్వే రికార్డులు నిర్వహించిన యంత్రాంగం అప్లోడ్ చేసిన నివేదిక అర్హత ఉన్న అనర్హులుగా ప్రకటించడం జరిగిందని, మళ్లీ దరఖాస్తులు ఇస్తే చెత్తబుట్టలో పడేయడమే తప్ప ప్రయోజనం ఏమి ఉండదని అనేకమంది లబ్ధిదారులు అధికారులపై ఆగ్రహాలు వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాల విషయంలో జరిగిన జరుగుతున్న నష్టాన్ని సరిదిదే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని అధికార పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ప్రజల పక్షాన కోరుతున్నాయి.

# రసాభాసగా మారిన ప్రజాపాలన

### గ్రామ సభలు తమ పేర్లు రాలేదంటూ అధికారులను నిలదీస్తున్న ప్రజలు దరఖాస్తులు చేసుకుంటే పరిశీలిస్తామన్న అధికారులు

*జూలూరుపాడు ప్రభాతవార్త:*

మండలంలో రెండవ రోజు ప్రజా పాలన గ్రామ సభలు రసాభాసగా మారాయి బుధవారం మండలంలోని గుండపుడి కరి వారి గూడెం వినోబా నగర్ కొమ్ముగూడెం మాచినేనిపేట సూరారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారుల జాబితాను చదివి వినిపిస్తామని అభ్యంతరాలు ఏమైనా



ఉంటే తెలుపవచ్చని పేర్కొన్నారు అర్హులై ఉండి లిస్టులో పేర్లు రానివారు అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు అనర్హుల వారి పేర్లు లిస్ట్ లో ఎలా వచ్చాయని అధికారులను ప్రశ్నించారు గుండెపుడి గ్రామసభలో సిపిఎం నాయకులు యాసా నరేష్ చందర్రావు మధులు జాబితాలో పారదర్శకత లోపించిందని ఆందోళన వ్యక్తం చేశారు అర్హులైన వారి పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని అధికారులను నిలదీశారు అధికారులు చెప్పే సమాధానానికి వారు ఆగ్రహం వ్యక్తం చేశారు జాబితాలో అనర్హులను తొలగించాలని అర్హులైన వారందరికీ పథకాలు మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు కొందరు ప్రభుత్వ పథకాలకు మేము అర్హులమని మా పేర్లు జాబితాలో ఎందుకు లేవంటూ ప్రశ్నించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చని గ్రామ సభ ద్వారా దరఖాస్తుల సేకరిస్తామని దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి పథకాలు అందజేస్తామని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి తెలిపారు ఎస్ఐ బాదావత్ రవి లబ్ధిదారులకు నచ్చజెప్పి శాంతింప చేశారు

## వార్తా పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



*చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:*

వార్తా జాతీయ తెలుగు పత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను చుంచుపల్లి మండల కేంద్రమైన విద్యానగర్ కాలనీ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉన్న రాజేశ్వరన ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని గణేష్, వార్తా విలేఖరులు పాల్గొన్నారు.

## ఆర్డీఏ డైరెక్టర్‌ను కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



*కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ రవాణా ఆథార్టీ సభ్యులుగా ఎన్నికైన గజ్జెలి వెంకటేశ్వర్లును నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిరు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షుడు నిడిగొండ దరగయ్య, కోశాధికారి కొత్తగట్టు శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు గుడివాడ శ్రీనివాసరావు, సురభి, కృష్ణ, కార్యదర్శి కొండేటి ఉపేందర్, లింగంపల్లి కోటి, గుడివాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఫలించిన ఐ ఎన్ టీ యు సి కృషి - ఓవర్ మెన్ వెబ్ కౌన్సిలింగ్ నిలిపివేత



*కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:*

2016-2017 లో అపాయింట్మెంట్ అయిన జె మెట్‌లను 2023 మార్చ్, సెప్టెంబర్ లో ఇవ్వవలసిన 350 పైచిలుకు ఓవర్ మెన్ ప్రమోషన్లు ఇవ్వకుండా ఇప్పుడు తుతు మంత్రంగా 160 ప్రమోషన్స్ ఇచ్చి అందులో కూడా ప్రమోషన్స్ డేట్స్ మార్చి ఎటువంటి సెట్లింగ్ అలవెన్సు, గ్రేడ్ ప్రమోషన్ లేకుండానే వెబ్ కౌన్సిలింగ్ ఈ నెల 23న నిర్వహించుటకు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చారు. కొత్తగూడెం ఏరియాలోని కాబోయే ఓర్‌మెన్‌లు అందరు కలసి సింగరేణి లో వాస్తవ ఖాళీలను భర్తీ చేయాలనీ, ఏరియాలలో పనిచేస్తున్న వారికీ అదే ఏరియా లోనే ప్రొమోషన్స్ ఇవ్వాలని, సీనియర్ జూనియర్ సమస్య రాకుండా అందరికి ఒకే ఇయర్ లో ప్రమోషన్ ఇవ్వాలని కేజీఎం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. స్పందించిన రజాక్ ఈ విషయాన్నీ ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు వినతి పత్రం ద్వారా తెలియపర్చి, జనక్ ప్రసాద్ డైరెక్టర్ పా, జీఎం పర్సనల్ కు వివరించి వెబ్ కౌన్సిలింగ్ ను నిలిపివేయించడం జరిగినది. వెబ్ కౌన్సిలింగ్ ను వాయిద వేయించడానికి సహకరించిన డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం పర్సనల్ కవిత నాయుడు , ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , జీఎం సాలెం రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌కు మైనింగ్ స్టాఫ్, కాబోయే ఓర్ మెన్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జి. నవీన్, బండి సాయి, డి. శివ, గౌతమ్, పృధ్వి, మూడ్ వెంకటేష్, జుబేర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్



*ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*

మండలంలోని రాజాపురం గ్రామంలో గత నెలలో వైన్‌షాప్‌లో జరిగిన చోరీ కేసులో నిందితులను ములకలపల్లి పోలీస్‌లు బుధవారం అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ నిందితులను మీడియా ముందు హాజరు పర్చి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2024 డిసెంబర్ 21న రాజాపురం గ్రామంలో వైన్‌షాప్‌లో రాత్రిపూట జరిగిన దొంగతనం కేసులో దర్యాప్తు చేస్తుండగా బుధవారం మధ్యాహ్నం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా మద్యాన్ని ఆటోలో తీసుకువెళ్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. సదరు అనుమానితులు రాజాపురం వైన్‌షాప్‌లో దొంగతనం చేశారని విచారణలో ఒప్పుకున్నాట్లు తెలిపారు. కాగా నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, జనవరి22, ప్రభాతవార్త:*

అర్హులందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందరిమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారి ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరు ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హుల జాబితాను గ్రామపంచాయతీ బోర్డుపై ప్రకటించడం జరుగుతుందన్నారు.




## బండారు శ్రీదేవి ఆశయసాధనకు కృషి చేయాలి -సిపిఎం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



అమరజీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి ఆశయ సాధనకు కృషి చేయాలని అదే ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సీనియర్ నాయకులు, పార్టీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి 6వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏ.జే. రమేష్ మాట్లాడుతూ .. కామ్రేడ్ శ్రీదేవి పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసేవారిని, ప్రజా ఉద్యమంలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్న తన భర్త సహకారాలు అందించడం ద్వారా ప్రజా ఉద్యమ అభివృద్ధికి పోద్పాటును అందించే వారిని అన్నారు. పార్టీలోనూ, మహిళా సంఘంలోనూ ఆమె క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. ప్రజా సంఘం సభ్యత్వం చేర్పింపు తో పాటు పార్టీ ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొనేవారిని గుర్తు చేశారు. ఆమె మరణం కుటుంబానికి,ఉద్యమానికి లోటని అన్నారు. అదేవిధంగా ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు బి బి జి తిలక్‌లు మాట్లాడారు. ముందుగా కామ్రేడ్ శ్రీదేవి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్ పూలమాల వేయగా నాయకులు చిత్రపటం ముందు పూలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, కోరాడ శ్రీనివాస్,భూపేంద్ర, కుంజ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఏం వి ఎస్ నారాయణ, బి జె ఎల్ పి దాసు, డి రామకృష్ణ, ఐద్వా నాయకులు ఎర్రం శెట్టి పూర్ణ ,సక్కుబాయి, రాధా, కుటుంబ సభ్యులు అరుణ్ చంద్, చిన్న ,బండారు సత్యనారాయణ ,బండారు ప్రతాప్, సుందరయ్య, మావో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రతి గ్రామసభలో స్థానికుల సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలి లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకునే బాధ్యత అధికారులదేనని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెకంట్రావు స్పష్టం చేశారు. బుధవారం దుమ్ముగూడెం మండలం నారాయణపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు నిజమైన అర్హులకు నష్టం లేకుండా ప్రభుత్వం అందించే పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో రామకృష్ణ, దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్, ఏపీవో సుకన్య, ఏవో నవీన్‌కుమార్, పలువురు వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# 100శాతం బీఆర్‌టీయూ మిత్రపక్షాలదే గెలుపు

**-కార్మికుల సంక్షేమం బీఆర్టీయూ మిత్రపక్షాలకే సాధ్యం**

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*సారపాక, జనవరి 22, ప్రభాతవార్త :*

రామబాణానికి ఎదురులేదు, శంకర్రెడ్డికి తిరుగులేదని, ఈనెల 31న సారపాక ఐటీసీ పీఎస్పీడీలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో వందకు వందశాతం బీఆర్డీయూ మిత్రపక్షాలదే గెలుపు అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బీఆర్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... బీఆర్టీయూ మిత్రపక్షాలు 14వ వేతన ఒప్పందం కోసం 14 అంశాలను మేనిఫెస్టోలో ప్రవేశపెట్టి విజయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత గుర్తింపు సంఘాలు బీఆర్‌టీయూ మిత్రపక్షాలకు అనుభవం లేదంటున్నారని, కావున కరెక్టే అనుభవం లేదు. కానీ విజ్ఞానం... సత్తా ఉందని, మంచిచేసిన సంఘానికి కార్మికులు ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. ఇప్పటికే సగం విజయం ఖాయమైందని మిగిలిన సంఘాల నుంచి కొందరు ఇప్పటికే రేయూ



మిత్రపక్షాలకు టచ్లో ఉన్నారన్నారు. నిబద్ధత, నిజాయితీతో కార్మికుల సంక్షేమానికి పాటుపడే సంఘం బీఆర్డీయూ మాత్రమేనన్నారు సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులు, అనేక కంపెనీల్లో అగ్రిమెంట్లు చేసిన సీనియర్ నాయకుల సపోర్ట్ బీఆర్జీయూకు ఉందని 100శాతం సమస్యలను పరిష్కరించగల సత్తా బీఆర్టీయూకు ఉందన్నారు. బీఆర్టీయూ మిత్రపక్షాలు క్యాంపు ఆఫీస్ అధికారికంగా ఏర్పాటు చేసి యూనియన్లతో సంబంధంలేకుండా నిజాయితీగా కార్మికులకు సర్వీస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మేనిఫెస్టోలో ప్రధానంగా కార్మికుల సంక్షేమం కోసం 14 అంశాలను రూపొందించడం జరిగిందని, ప్రధానంగా విద్య, వైద్యం, బదిలీల రెగ్యులర్, క్వార్టర్ల నిర్మాణంతో కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే సంఘం ఏదైనా ఉందంటే చీఆర్టేయూ మాత్రమేనన్నారు. త్వరలో జరగనున్న ఐటీపీ గుర్తింపు ఎన్నికల్లో రామబాణంతా బీఆర్డీయూ మిత్రపక్షాలు దూసుకువెళ్లి విజయం సాధించడం తధ్యమన్నారు. ప్రతిపక్ష కార్మిక సంఘాలు టీఆర్టీయూ మిత్రపక్షాలపై చేసే ఆరోపణలు, అవాకులు చెవాకులు ఎవరూ నమ్మవద్దని, కార్మికులకు అండగా నిలిచే సంఘం. వారికి సంక్షేమం అందించే సంఘం బీఆరేయూ మాత్రమేనన్నారు. తొలుత బీఆర్టీయూ ఎన్నికల ప్రధార రధాలను జెండా ఊపి ప్రారంభించారు. విలేకరుల సమావేశం అనంతరం మేనిఫెస్టోను ప్రారంభించి అనంతరం బీఆర్డీయూ మిత్రపక్షాలు, కార్మికులతో సమావేశం నిర్వహించి ఎన్నికల్లో గెలుపుపై చర్చించారు. ఠయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.హరినార్, సీఐటీయూ అధ్యక్షుడు కె.ప్రవీణ్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఐఈయూ ప్రధాన కార్యదర్శి ఎండి. సాబీట్, ఐఈయ అధ్యక్షులు శిక్షావలి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆర్గనైజేషన్ బాధ్యులు నర్సింహారావు, డి. ప్రశాంత్ బహుజన నాయకులు మధుమహారాజ్, శ్రీపాద రవికుమార్, గడ్డల నాగేశ్వరరావు, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్, బెజ్జంకి కనకాచారి, బొల్లు సాయి, బిల్లా సాయిబాబా, పూర్ణ, లక్ష్మీచైతన్య రెడ్డి, ఆంజనేయులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నామమాత్రపు గ్రామసభలు

**-లబ్ధిదారులకు ఎటువంటి రసీదులు ఇవ్వని వైనం**

**-ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి**

**-బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్**

*సారపాక,ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు నామ మాత్రంగానే జరుగుతున్నాయని గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్ళకి, రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసకు, ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎటువంటి రసీదులు ఇవ్వడంలేదని గ్రామంలో ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలు ఖచ్చితంగా అందేలా చూడాలని సీపీఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నకిరిపేటలో జరిగిన గ్రామసభకు హాజరై తహశీల్దార్ ముజాహిద్ కు విన్నవించారు. గ్రామసభలో గ్రామస్థులకు మాట్లడే అవకాశం ఇవ్వలేదని ఉపాది హామీ కూలీకు భూమి లింకు పెట్టి ఇందిరమ్మ ఆత్మీయభరోసాకు దూరం చేస్తున్నారని, 2023 2024 సంవత్సరంలో పని చేసిన ఉపాది కూలీలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయభరోస వర్తింపచేస్తామనడం సోచనీయమని, భూములు లేని ప్రతీ నిరుపేదకు జాబ్ కార్డుతో సంబంధంలేకుఃడా అందరికీ ఆత్మీయభరోస అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంటక క్రుష్ణ, నర్సింగ్, లిఃగస్వామి,బుర్ర వెంకన్న,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జయన రమణ ఇన్స్పిరేషన్ ఔదార్యం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలోని తలసేమియా వ్యాధి గ్రస్తుడు యమ్. తనుష్‌కు, భర్తను, కొడుకును కోల్పోయి దుఃఖంలో ఉన్న టి. దేవి అదే మహిళకు శ్రీ ట్రస్ట్ (శ్రీ జయన రమణ ఇన్స్పిరేషన్ ట్రస్ట్) శ్రీ ట్రస్ట్ చైర్మన్ జయన మణికంఠ,ట్రెజరర్ జయన మంగతాయరమ్మ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఇరువురికి నిత్యావసర సరుకులు, బియ్యం, అలాగే రూ. 2,500 నగదు అందజేశారు.ఈ కార్యక్రమం అందరికి ఆదర్శప్రాయమైనదని,వారి సేవలు మరింత మందికి ప్రయోజనం కలిగించాలని వక్తలు కొనియాడుతూ ఆకాంక్షించారు.

## ఆటపాటలతో తరగతిగది అభ్యసన సామర్థ్యాలను సాధిస్తున్న ఉపాధ్యాయులు

**-బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బండారుగూడెం నందు ఉపాధ్యాయులందరి సమిష్టి కృషితో వినూత్నంగా ఆటపాటలతో చదువును బోధిస్తూ అభ్యసన సామర్థ్యాలను సాధిస్తున్నారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో అందరం ఒకటే అందులో మేము అన్న ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక శ్రద్ధతో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు గుణాత్మక విద్య సాధన కోసం నిరంతర ప్రయత్నం కొనసాగిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశ్చల్ కుమార్ తెలిపారు.ఇది లా ఉండగా బుధవారం పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జి.దుర్గారావు బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని రకాల అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. తొలుత పాఠశాల ఉపాధ్యాయుల అందరితో సమావేశమై పాఠశాలలో కనీస అభ్యసన సామర్థం సాధించటానికి తీసుకోవలసిన అత్యున్నతమైన విధానాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్, డైరీ,ఎండీఎం,లైబ్రరీ తదితర రికార్డులను పరిశీలించి ఒకటవ తరగతి నుండి ఏడు తరగతుల విద్యార్థుల తో మమేకమై వారి అభ్యసన అనుభవాలను పరిశీలించి, తద్గుణంగా భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించటానికి తీసుకోవలసిన మార్గదర్శక సూచనలను ఉపాధ్యాయులకు బెక్కంటి అందించారు. పాఠశాల పరిశీలనలో ప్రతి తరగతిలో సాధించిన సాధించాల్సిన అభ్యసన సామర్థ్యాలపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఎంతో చక్కని పచ్చదనం, పరిశుభ్రంగా బోధనకు అనువైన పరిస్థితులను పరిస్థితులను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశ్చల్ కుమార్, ఉపాధ్యాయులు రమేష్, వంశి మోహన్ మహిళా ఉపాధ్యాయురాలు సరోజిని, ఆయా తిరుపతమ్మ పాల్గొన్నారు.



# ఆలస్యం చేయకుండా పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**- జిల్లా అధ్యక్షుడిగా మోహన్ రాథోడ్,**

**ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ చౌహాన్**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*




ఖమ్మం బంజారా భవన్‌లో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా భూక్యా మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సపావత్ బాలకృష్ణ చౌహాన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడిగా గుగులోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా మీడియా కన్వీనర్‌గా ధరావత్ హనుమ నాయక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ మాట్లాడుతూ... సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను అదేవిధంగా పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న ఇప్పటికి కూడా పి.ఆర్.సిని ప్రకటించకుండా ఆలస్యం చేస్తున్నారని వెంటనే పిఆర్సి ప్రకటించాలని, 317 లో జిల్లాలు మారినటువంటి ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. సంఘం బలోపేతానికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్, కోశాధికారి బానోత్ శ్యామ్ లాల్ నాయక్, లకావత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి భానోత్ పాపాలాల్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోతు శివ నాయక్, రాష్ట్ర సలహాదారు లకావత్ రత్నాకర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మాలోత్ భద్రు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడలు...

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*




గవర్నమెంట్ పాలిటెక్నిక్, కొత్తగూడెం వేదికగా నిర్వహించబడుతున్న జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడలు, ఆటలు ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ (కొత్తగూడెం), గవర్నమెంట్ పాలిటెక్నిక్ (మధిర), జీఎంఆర్‌పీ మణుగూరు, డీఏఆర్ఈ ఖమ్మం, ఎస్ఎస్ఐటీసత్తుపల్లి, ఎస్‌బీఐటీ ఖమ్మం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం జనరల్ మేనేజర్ శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, గౌరవ అతిథిగా ప్రిన్సిపాల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ అబ్దుల్లాపూర్ మెట్, ఓఎస్డీ మణుగూరు నాగముని నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్‌లు హాజరై దీపం వెలిగించి క్రీడా మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ... జీవితంలో ఎదగాలి, విజయం సాధించాలి అంటే క్రమశిక్షణ ఎంతో అవసరమని అధ్యాపకులు, పెద్దలను గౌరవించాలని చెప్పారు. విద్యార్థులను క్రీడల ద్వారా మానసిక మరియు శారీరక అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. గౌరవ అతిథి నాగముని నాయక్ మాట్లాడుతూ... ఆటలు ఆడటం ద్వారా నాయకత్వ లక్షణాలు, ఏకాగ్రత, లక్ష్య సాధన లాంటివి పెంపొందుతాయని తెలిపారు. క్రీడలు గెలుపు లేదా ఓటమి గురించి కాదు, అవి నేర్పించే అనుభవాలు, పోరాట స్ఫూర్తి, కలిసి పనిచేసే భావం అన్నింటికంటే ముఖ్యమైనవని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ... దృఢమైన శరీరంలో దృఢమైన మనస్సు ఉంటుందని, దృఢమైన శరీరానికి ఆటలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# ఆందోళన వద్దు అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

**- స్వీకరించిన ధరఖాస్తులకు త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి**

**- గ్రామసభలో ఎమ్మెల్యేకూనంనేని ఆదేశాలు**

*కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:*




ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు నమోదికాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని అర్హులైన ప్రతి పేద కుంటుంబాని ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో రెండోరోజు నిర్వహించిన వార్డు, గ్రామసభల్లో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కూనంనేని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాపాల గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించిన అధికారులు అర్హుల జాబితాను ప్రకటించారని, పూర్తిస్థాయిలో జాబితాలో అర్హులను చేర్చకపోవడంతో ఆందోళనకు గురిఅవుతున్నారన్నారు. గ్రామసభ ల్లో కొత్తగా స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే సర్వే చేపట్టి పూర్తి స్థాయిలో జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని అధికారులకు సూచించారు. ప్రకటించిన అర్హుల జాబితాలో జగిరిన పొరపాట్లను సరిచేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించేదిలేదని, వివాదాలు లేని జాబితాను సిద్ధంచేసి ప్రజల ముందుంచే భాద్యత అధికారయంత్రంగంపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ షాదీఖానా ఆక్రమణలను వెంటనే తొలగిస్తాం..

*కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ఉర్దూ ఘర్ షాదీ ఖానా డెవలప్మెంట్ పనులు జరుగుతున్నాయని అతి త్వరలో ఆక్రమణలు దుకాణాలు తొలగించ బడుతాయని, ఉర్దూ ఘర్ సుండీకరణ పనులు శాసనసభ్యులు సిపిఐ రాష్ట్రా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గ సహకారం తో జరగబోతున్నదని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు కులామతాలకు అతీతంగా శుభాకార్యలకు వినియోగించు కోవాలని మిడిల్ క్లాస్సేస్ కు రు. 8000 లకు మరియు నిరుపేద కుటుంబాలకు కేవలం రు. 3000 లకు సోషల్ అవేర్నెస్ కారిక్రమాలకు ఉచితంగా వినియోగించు కోవాలని నయీమ్ ఖురేషి తెలిపారు. ప్యూన్ బస్తీ లోగల షాదీ ఖానా, కుడ వినియోగం లో ఉందని తరలో పూర్తి వినియోగం లో వస్తుందని శుభాకార్యలకు, పెళ్లిళ్లకి, ముస్లిం సోదరులు ఇష్టిమాలకు, మహిళ ఇస్లామిక్ ఇస్తేమాలకు అవసరం ఉన్నవాళ్లు ఉర్దూ ఘర్ షాదీ ఖానా ఎం. జి. రోడ్, షాదీ ఖానా ప్యూన్ బస్తీ బుకింగ్ కోసం ఉర్దూ ఘర్ సెక్రటరీ మొహమ్మద్ షరీఫ్ గారికి,మేనేజర్ బాబర్ గారికి 9949001065 సంపార్దించాలని విజ్ఞప్తి చేసారు ఈ కారిక్రమంలో ఉర్దూ ఘాట్ కోశాధికారి, ఉప అధ్యక్షులు జుబైర్ గారు, హమీద్, జమాల్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

*జూలూరుపాడు, జనవరి 22 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికి అట్టి హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు గ్రామ సభల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి...



*కొత్తగూడెం టౌన్, జనవరి 22 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిదిలోని 35 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 35 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు.

- స్పెషల్ ఆఫీసర్ రవీందర్ వివరణ...నిజమైన లబ్ధిదారుల పట్ల



ఇందిరా మా ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాణి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎస్ ఎస్ రాజు ,హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీల హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

## - డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*

గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా రెండవరోజు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గట్టాయిగూడెం, ప్రశాంతినగర్, కరకవాగు ప్రాంతాల్లో జరిగిన గ్రామ సభల్లో కొత్వాల ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఆరు గ్యారంటీల్లో ముఖ్యమైన రెండు లక్షల ఒకే దఫా రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలకు మంజూరు చేయిచిందన్నారు. ఈ దఫా నాలుగు సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు ఇంత మంచి పథకాలను ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు మద్దతు తెలపాలని కొత్వాల కోరారు. కొత్వాలను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ సభల్లో పాల్గొంటున్న కొత్వాల ను ఆయా ప్రాంతాల్లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమీషనర్ రీ సుజాత, మేనేజర్ సత్యనారాయణ, ఏఈ రాము, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీనివాసరావు, షఫీ, వుండేటి శాంతివర్ధన్, భట్టు మురళీ, వై.రమణమూర్తి నాయుడు, గిరి, భట్టు సురేష్, వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు పెట్టుకున్న పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

*జూలూరుపాడు, జనవరి 22 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఇప్పటి వరకు మండలంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని అంతా తప్పులు తడకలుగా ఎంపిక సిపిఎం జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ... ఇప్పటివరకు మండలంలో జరిగిన గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని అంతా తప్పులు తడకలుగా ఎంపిక జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో గందరగోళానికి గురవుతున్నారని నిజమైన లబ్ధిదారుడికి అన్యాయం జరుగుతుందని గత పదిఏల్లుగా ప్రభుత్వానికి రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే ఉన్న వేలాది కుటుంబాలకు నేటికీ నీరాసే మిగిలిందని కానీ లబ్ధిదారులని చెప్పి గ్రామానికి ఓ 10 నుండి 20 మంది పేర్లను చదివి రాని వారిని అప్లికేషన్ ఇవ్వమని లేదా ఇప్పుడు ప్రకటించిన లబ్ధిదారులలో అనర్హులలో పేర్లు తెలపమని ఒక గందరగోళానికి ప్రభుత్వ అధికారులు సృష్టిస్తామన్నారు. ఇప్పటివరకు తీసుకున్న ప్రామాణికాలు ప్రజల ముందు వివరించకుండా అడిగితే తప్ప చెప్పకుండా కేవలం అర్హులు అనే పేరుతో కొన్ని పేర్లను చదివి చేతులు దులుపుకొని వెళ్లిపోతా ఉన్నారు అని ఆయన అన్నారు.

# పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలి



*పాల్వంచ టౌన్, జనవరి 22 - ప్రభాతవార్త:*

అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. బుధవారం బంద్రుగొండలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు గ్యారెంటీ అమల కోసం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలో ప్రకటించిన అర్హత జాబితాలో సాంకేతిక కారణాలతో అనేక మంది పేదలకు ఇంద్రమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల జాబితాలో పేర్లు రాలేదని అన్నారు. అధికార యంత్రాంగం నిష్పక్షికతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా సర్వే చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందెందుకు సీపీఐ కృషి చేస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బంద్రగుండా సిపిఐ నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, ముత్యాల కిరణ్ కుమార్, కట్టే సీతారాములు, మల్లికార్జున్ వెంకటయ్యా, కట్టే వీరేష్, నేల్లెలా రమణయ్యా, నాగ శేషు గోవర్ధన్ వగ్గేల పద్మ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల పట్ల ఆత్మీయతను చూపాలి



*కొత్తగూడెం లీగల్, జనవరి 22 - ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం అశ్వాపురం మండలంలో ఉన్న వృద్ధాశ్రమాలైన మానవీయ వృద్ధుల ఆశ్రమం, ఆరిఫా రోస్ని వృద్ధాశ్రమం, మణుగూరు మండలంలో ఉన్న పిల్లల ఆశ్రమాలైన విద్యాభ్యాస డెకేషనల్ చారిటీ ట్రస్ట్, బాల సదన్ శివలింగాపురంను సందర్శించారు. బాగోగులను అడిగి తెలుసుకున్నారు. న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం, అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు, ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు, ఆశ్రమ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ల ధంధా

*రుద్రంపూర్, జనవరి 22 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ఏరియా లోని పద్మావతి ఖని నుండి అండర్ గ్రౌండ్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ పొందినట్టు ఒక సర్టిఫికేట్ వెలుగులోకి వచ్చింది. దీనిని పూర్తి స్థాయిలో విచారణ జరుపగా అది నకిలీ సర్టిఫికేట్ అని నిర్ధారణ అయినది. ఈ యొక్క సర్టిఫికెట్స్ మైనింగ్ డిగ్రీ /డిప్లొమా వారు స్టాట్యూటరీ పరీక్షల / సర్టిఫికేట్లు పొందుటకు ఉపయోగిస్తారు. ఈ నకిలీ సర్టిఫికెట్స్ పద్మావతి ఖని పీవీకే 5 ఇంక్లైన్ గని మేనేజర్ పేరు, ఆఫీసు సీలు, స్టాంప్ మరియు మేనేజర్ ఫోర్జరీ సంతకంతో ఇచ్చినట్లుగా తెలిసినది. కాలేజీలో చదివే విద్యార్థుల అవసరములను పసిగట్టి కొంతమంది ఈ నకిలీ సర్టిఫికెట్ల దందాకు తేరలేపినట్లుగా తెలుస్తోంది. ఈ విషయం పైన కొత్తగూడెం 2వ (టు టౌన్) పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటం జరిగినది. ఈ విషయంపై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు మాట్లాడుతూ... ఇలాంటి నకిలీ సర్టిఫికేట్ల ఆధారంగా స్టాట్యూటరీ పరీక్షలకు అప్లై చేసినట్లయితే అట్టి ధరఖాస్తులను తిరస్కరణకు గురి కావడమే కాకుండా, భవిష్యత్తులో పరీక్షలకు అనర్హులుగా ప్రకటిస్తారు. ఇలాంటి సర్టిఫికేట్లు తీసుకొని మోసపోవద్దని, ఈ విషయమై డిజిఎంఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపినారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రవేశాలు..

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 22 - ప్రభాతవార్త:*

పాల్వంచ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రామవరం ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసంజిత్ గోషాల్ తెలిపారు. గిరిజనులైన విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు లేని, విద్యార్థులు, దివ్యాంగులైన విద్యార్థులు, 5వ తరగతి చదివి మార్చి 2025 నాటికి పది నుంచి 13 ఏళ్ల లోపు వయసు వారై ఉండి ఉండాలి. ఆన్లైన్లో, దరఖాస్తు చేసుకొనుటకు ఫిబ్రవరి 16 ఆఖరి తేదీ అని, పరీక్ష రుసుము 100 రూపాయలు ఉంటుందని, ప్రవేశ పరీక్ష మార్చి 16వ తేదీన జరగనుందని, ఆరవ తరగతిలో ఖాళీలు 30 బాలికలకు, 30 బాలురకు ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ ప్రసంజిత్ గోషాల్ తెలియజేసారు.

# పోలీస్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరణ



*కొత్తగూడెం క్రైం, జనవరి 22 - ప్రభాతవార్త:*

జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపధ్యాక్షుడు ఏశోబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*రుద్రంపూర్, జనవరి 22 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా సెంట్రల్ వర్క్ షాప్ నందు (సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ 140/2018) ఎస్సీ,ఎస్టీ ప్రధాన కార్యదర్శి ఆంథోనీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, ఎస్సీ,ఎస్టీ కార్పొరేట్ కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ సూరజ్, కార్యదర్శి బాలరాజు నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను సెంట్రల్ వర్క్ షాప్ జనరల్ మేనేజర్ దామోదర్‌ల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, వంగా వెంకట్, రమణ మూర్తి, సెంట్రల్ ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్, టి.బి.జి.కే.ఎస్ కార్పొరేట్ అధ్యక్షుడు తుమ్మ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి అమరేందర్, బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల సమ్మయ్యా, నాగరాజు, సుమన్, నారాయణ, రవి, పరమేష్, ప్రభాకర్, సోమిరెడ్డి, బాలకృష్ణ, రామ్ శంకర్, అరుణ్, లింగం, శ్రీనుబాబు, కోరం శ్రీను, సురేష్, సంతోష్, సారంగం, సందీప్, చందర్, నరేష్, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ టౌన్, జనవరి 22 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు కేపటీ ఒలంపియాడ్‌లో ప్రభంజనం సృష్టించారు. గత నెలలో నిర్వహించిన కేపటీ లెవల్ 2లో ఇంటర్నేషనల్ పరీక్షల్లో శ్రీచైతన్య స్కూల్ విఇద్యార్థులు 45 మంది ఎంపికయ్యారు. అందులో ఐదుగురు విద్యార్థులు క్యాషన ప్రైజ్ అందుకున్నారు. 28 మంది మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్, 17 మంది మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రమ్య, ఏజీఎం జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్, డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు పాల్గొన్నారు.

# గత లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం ఇవ్వాలి

## టిఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం.

బోనకల్: ప్రభాతవార్త,,

గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశం కల్పించాలని టీఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముష్టికుంట్లలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామంలో 50 మంది లబ్దిదారులకు ఇళ్లు



మంజూరు చేసిందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం వారిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఎంపిక చేయడం ఎంటని అధికారులను ప్రశ్నించారు. 50 మంది లబ్దిదారులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. రేషన్కార్డుల కోసం 500 మందిపైగా దరఖాస్తు చేసుకోగా, కేవలం 140 మందితో మాత్రమే జాబితాను సిద్ధం చేశారని వాపోయారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలో మరింత మంది అర్హులు ఉన్నారని, వారికి అవకాశం కల్పించాలని కోరారు. అధికారులు సాంకేతిక సమస్యల చూపుతూ నిజమైన అర్హులను పథకాలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిజమైన అర్హులను గుర్తించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షేక్ హుసేన్ సాహెబ్, దొప్ప కృష్ణ, షేక్ ఇబ్రహీం, షేక్ చాంద్పాషా, షేక్ నజీరు, ఎల్మే బాబు ఎస్ర్ఖ్షీ, దారగాని నాగేశ్వరరావు, బంధం వెంకన్న, బొడ్డుపల్లి నరసింహారావు, కొట్టి నరేష్, పుల్లయ్య, వందగ సీతారాములు తదితరులున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మహిళ సాధికారతే లక్ష్యంగా ఇందిరా డైరీ

మధిర జనవరి 22 ప్రభాతవార్త

మహిళా సాధికారతే లక్ష్యంగా మధర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తున్న ఇందిర డైరీ భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా పూర్తిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో నీ ఐకెపి కార్యాలయంలో ఇందిరా మహిళ డైయిరీ ప్రాజెక్టు కింద కొనసాగుతున్న (ఐ ఎమ్ డి) కార్యక్రమాల పై క్షేత్రస్థాయి లో పరిశీలన చేసేందుకు వరంగల్, హన్మకొండ జిల్లాల నుండి అడిషనల్ డి ఆర్ డి ఓ సుదీర్ హన్మకొండ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు దాస్, అనిల్ కుమార్, శ్రీకాంత్, సరిత వరంగల్ జిల్లా నుండి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు



గీతారాణి, సురేష్ లత కూడిన బృందం మధిరకు వచ్చి సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ అడిషనల్ డి ఆర్ డి ఓ నూరుద్దీన్ ,ఇందిరా డైరీ ఏ పి ఎమ్ జె. లక్ష్మణరావు మధిర మండల ఏపిఎం ఎం .శ్రీనివాసరావు ఇందిరా మహిళా డైయిరి అధ్యక్షురాలు కే అన్నపూర్ణలు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ తదితర అధికారుల సంయుక్త పర్యవేక్షణలో సహాయ సహకారాలతో మధిర నియోజకవర్గంలోని దశల వారీగా స్వయం సహాయక సంఘాల్లోని ఐ ఎమ్ డి కి సభ్యత్వం వాటాధనం చెల్లించిన సభ్యులందరికి వారి కుటుంబాల జీవనోపాదులు కల్పించి పెంచడానికి మరియు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మధిర ఎమ్ ఎమ్ ఎస్ అధ్యక్షురాలు కృష్ణ వేణి, డి సి ఓ ఆఫీస్ పర్చస్ ఇంచార్జి అసిస్టెంట్ రిజిస్ట్రార్ కొండల్ రావు మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపిఎంలు, సీసీలు, డైరీ సి సి లు, ఐ ఎమ్ డి కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితాలో అర్హులను చేర్చాలి.



బోనకల్: ప్రభాతవార్త,,

ప్రభుత్వం చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితాలో మరిన్ని అర్హుల పేర్లు చేర్చాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముష్టికుంట్ల లో ప్రభుత్వం అందించే 4 పథకాల అర్హులను ఎంపికచేసేందుకు గ్రామసభను నిర్వహించి లబ్దిదారులను బుధవారం ప్రకటించారు. గ్రామ సభలో ప్రకటించిన జాబితాపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులే ఉద్యమ బాట పట్టారని, కానీ నాటి పదేళ్ల పాలనలో ఆ యువకులకు ఇల్లు రేషన్ కార్డులు దక్కలేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో యువ జంటలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు కోసం పెద్ద ఎత్తున ఎదురు చూసిన ఫలితం లేదన్నారు. గ్రామంలో ఇళ్లస్థలం ఉండి అర్హత కలిగిన వారి పత్రాలను, స్థలాలను అధికారుల సర్వే చేశారని, ప్రకటించిన జాబితాలో మాత్రం ఆ పేర్లులేకపోవడం ఏంటని ప్రశ్నించారు. సాంకేతిక లోపాలు జరిగాయని స్వయంగా మండల ప్రత్యేక అధికారే గ్రామసభలో తెలపడంలో సర్వేలో డొల్లతనం అర్థం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే సక్రమంగా జరగలేదని, క్షేత్రస్థాయిలో వెళ్లి అధికారులు మరోమారు లబ్దిదారులను గుర్తించాలని కోరారు. పదేళ్ల క్రితం వివాహం జరిగిన జంటలు రేషన్ కార్డుల కోసం అనేక మార్లు గతంలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఎంపిక చేసిన వారిలో పేర్లు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలో ఎంపిక చేయాల్సిన వారు ఇంకా ఉన్నారని, వారికి కూడా అవకాశం కల్పించాలని అధికారులను కోరారు. మరో మరో దరఖాస్తు చేసుకునే వారి జాబితా తక్షణమే పరిశీలించి పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బోయినపల్లి బసవయ్య, కొంగర భాస్కరరావు, బి సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



మధిర జనవరి 22 ప్రభాతవార్త

అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ .13,500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆత్కూర్ గ్రామానికి చెందిన షేక్ బేబీకి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు బుధవారం అందజేశారు.మీనుగు చైతన్య, దూదేకుల హైదర్ సాహెబ్, బెజ్జం ఆదాం, సుఖ భోగి రవీందర్, దూదేకుల మొగులయ్య. తదితరులు పాల్గొన్నారు

## పది రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మధిర జనవరి 22 ప్రభాతవార్త

మధిర పట్టణంలో రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనులలో భాగంగా మిషన్ భగీరథ నీటి సరఫరాలను వారం రోజులపాటు నిలిపివేస్తున్నట్లు భగీరథ వైరా ఏడిఈ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మిషన్ భగీరథ పైప్లైన్ కి మరమ్మతులు చేపట్టవలసి ఉన్న కారణంగా ఈ అంతరాయం నెలకొన్న ఉన్నదని తెలిపారు. ఈనెల 24 నుండి ఫిబ్రవరి 02 వరకు అల్లినగరం,బయ్యారం రాయపట్నం, దేసినేని పాలెం, మహదేవపురం ఇల్లూరు,దెందుకూరు,ఖమ్మంపాడు, చిలుకూరు, తొండల గోపవరం ,తొర్లపాడు, మడుపల్లి ,ఇల్లందులపాడు తదితర గ్రామాల్లో నీటి సరఫరాను నిలుపుదల చేయనున్న కారణంగా స్థానిక గ్రామపంచాయతీలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేందుకే గ్రామ సభ

బోనకల్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఈ గ్రామ సభలో నిర్వహిస్తున్నామని మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలకు సంబంధించి అర్హులైన లబ్దిదారుల జాబితాల ను మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్ ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ జాబితాలో అర్హులైన వారి పేరు రానివారు అధైర్యపడవద్దని, మరల దరఖాస్తు చేసుకోవాలని, ఈ నాలుగు పథకాలు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని లబ్దిదారులకు తెలియజేశారు. ఎవరైనా కొత్త రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్ళకు దరఖాస్తు చేసుకొని వారు ఉంటే ఈ గ్రామ సభలో చేసుకోవచ్చని తెలిపారు. ఈ గ్రామసభను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జరిగిన ఈ గ్రామసభలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, పంచాయతీరాజ్ ఏఈ నవీన్, ఏఈవోలు, ఈజీఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డిప్యూటీ డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

బోనకల్: ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖమ్మం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ బెజవాడ సైదులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫార్మసీ డ్రగ్ స్టాక్ బోర్డ్ , ఫార్మసీ రికార్డులు, వాక్సినేషన్ రిజిస్టర్లు ,ఐఎల్ఆర్ రూమ్ తనిఖీ చేసి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలపై ఆరాతీశారు. వైద్యులకు పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి, సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఎల్ టీ చంద్రశేఖర్, ఫార్మసిస్ట్ రాదాలత, ఎల్ టి యాకూబ్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యరమల కోటారెడ్డికి డాక్టరేట్

మధిర జనవరి 22 ప్రభాత వార్త



మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యరమల కోటారెడ్డికి డాక్టరేట్ లభించింది. తెలుగు సాహిత్యంలో" చావా శివకోటి కథలు సమగ్ర పరిశీలన "అనే అంశం మీద ఆచార్య నారిశెట్టి వెంకట కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు,దాంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం యరమల కు డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్మత్స.భీమరాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## రైతులకు యూరియా అందుబాటులోకి తెచ్చాం.

బోనకల్: ప్రభాతవార్త,

,మండలంలోని బోనకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులకు సరిపడ యూరియా అందుబాటులోకి తెచ్చామని సొసైటీ ఛైర్మన్ చావా వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 890 బస్తాల యూరియా బస్తాలు వినియోగానికి తెచ్చామని అన్నారు. ప్రస్తుతం సంఘంలో యూరియా కొరత లేదని, కొరత రాకుండా చూస్తామని తెలిపారు. బోనకల్, చిరునోముల గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

# ఆయిల్ పెడ్ అక్రమాలపై సిబిసిఐడి విచారణ జరపాలి

**కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం**

**నపుంసక దిగుమతుల నిగ్గు తేల్చాలి**

**రిటైర్డ్ ఉద్యోగి సలహాలే కొంపముంచాయి చిరు ఉద్యోగులను బలితీసుకున్నారు**

**తిమింగలాలను వదిలి పిత్త పరిగెలుపట్టారు**

**విలేకరులతో ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ సొసైటీ నేతలు**

*సత్తుపల్లి జనవరి 22 ప్రభాతవార్త*

దేశానికి రైతే వెన్నుముక అని చెప్పుకుంటున్న నేటి తరుణంలో అలాంటి రైతన్నను నిలువునా ముంచడానికి నపుంచక పామాయిల్ (విత్తనాలు) మొక్కలు తెచ్చి మోసం చేయటానికి ఆయిల్ పెట్ సిద్ధమవుతున్న తీరును పత్రికలు ( వార్తతో సహ ) వెలుగులోకి తేవటం జరిగింది. కోట్లాది రూపాయల విలువైన కోస్టారికా పామాయిల్ పిలకలు మూడు లక్షల మొక్కలు పనికిరాకుండా పోయాయని హార్టికల్చర్ అధికారులు గుర్తించినప్పటికీ అప్పటి దాకా ఆయిల్ ఫీడ్ అధికారులు పట్టించుకోక వాటిని రైతులకు అంటగట్టాలని ఆలోచనతో ఉండడాన్ని ఆయిల్పెడ్ తీరుపై తెలంగాణ ఆయిల్పెడ్ అశ్వరావుపేట జోన్ ఆయిల్పామ్ గ్రోయర్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కే పుల్లయ్య ఆ సంఘం బాధ్యులు చలికాని సూరిబాబులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. సత్తుపల్లి ఆయిల్ పెడ్ డివో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ



సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో ఆయిల్పెడ్ అధికారులు మూడు లక్షల కోస్టారికా విత్తనాలు తెచ్చినవి నపుంచక మొక్కలు కావడంతో ఇవి ఎందుకో పనికిరాకుండా పోయాయని తద్వారా కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లయిందని ఈ కోస్టారికా మొక్కలు కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై సిబిసిఐడిసే ప్రభుత్వం విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ విత్తనాలు దిగుమతులు విషయంలో ఆయిల్ పేడ్ అధికారులు క్వాస్టారిక కంపెనీతో లాలూసి పడటంతో నపుంచక విత్తనాలు కోట్లాది రూపాయల విలువైనవి పనికిరాకుండా పోయాయని వారు ఆరోపించారు. ఈ విత్తనాలు దిగుమతులలో జరిగిన అవినీతి అక్రమాలపై సిబిసిఐడిచే విచారణ జరిపితే నిగ్గు తెలుతుందని వారన్నారు. నర్సరీలో 4 లక్షల మొక్కలు వృధా : రేగళ్లపాడు నర్సరీలో దిగుమతి చేసుకున్న కోస్టారికా మూడు లక్షలు మొక్కలు తంబా రకం లక్ష మొత్తం నాలుగు లక్షల మొక్కలు ఎందుకు పనికిరాకుండా పోయే అని ఈ మొక్కలన్నిటిలో జన్యుపరమైన లోపం కారణంగా ఒక్క మొక్క కూడా పనికి రాదని కోట్లాది రూపాయలు నిధులు హెచ్చించి తెచ్చినవెర్చించి ఈ మొక్కల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఆయిల్ పెడ్ తీరుపై చర్యలు తీసుకోవా లని ఆ సంఘం బాధ్యులు పుల్లయ్య సూరిబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సరీ నుండి 9, 12, నెలలోపు రైతులకు ఇవ్వాల్సిన ఈ మొక్కలు 17 నెలల అయినప్పటికీ నర్సరీలో ఎదుగు బొదుగు లేకుండా ఉండటాన్ని హార్టికల్చర్ అధికారులు గుర్తించారు. ఈ నర్సరై నుండి రైతులకు ఇచ్చిన మొక్కలను ఆంధ్రాలోని పెదవేకి చెందిన శాస్త్రవేత్తలతో ఆర్టికల్చర్ ఆయిల్ ఫీడ్ శాఖలు పరిశీలించి గెలలు రాణి రైతులకి నష్టపరిహారం చెల్లించే విధంగా పై రెండు శాఖలు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ నర్సరీలో కోట్లాది రూపాయల విలువైన మొక్కలు ఎందుకు పనికిరాకుండా పోయాయని ఆయిల్ పేడ్ అధికారులు తప్పిదాలే ఈ అక్రమాలు జరిగాయని వారు ఆరోపిస్తున్నారు. చిరుద్యోగులను బలితీసుకున్నారు : పనికిరాని విత్తనాలు దిగుమతి చేసుకున్న ఆయిల్ ఫీడ్ అధికారులు తిమింగలాలను వదిలి నర్సరీలో కాపలాగా ఉన్న చిరు ద్యోగులైన పృథ్వీ, కృష్ణారావు లను ఉన్నతాధికారులు బుధవారం వేటు వేయడాన్ని ఆ సంఘ బాధ్యులు పుల్లయ్య సూరిబాబులు తీవ్రంగా దుయ్యబట్టారు. అభం శుభం తెలియని ఈ ఇద్దరు చిరుద్యోగులను బలి తీసుకోవడాన్ని రైతులు సైతం తీవ్రంగా ఆయిల్ ఫీడ్ తీరుపై మండిపడ్డారు. రిటైర్ట్ అయిన ఓ ఉద్యోగి నీ తిరిగి తీసుకోవడాన్ని ఆయన ఇచ్చిన తప్పుడు సలహాలే ఆయిల్ పేడు నీ కొంప ముంచాయని ఆ సంఘం నాయకులు దుమ్మెత్తి పోశారు. రేగళ్లపాడు నర్సరీలో పనికిరాని మొక్కలు దిగుమతి ఆయిల్ పేడ్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జోక్యం చేసుకొని సి బి సి ఐ డి తో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘ బాధ్యులు పుల్లయ్య సూరిబాబులు కోరుతున్నారు. ఈ సమావేశంలో ఆఫ్ టైప్ బాధిత రైతులు పుచ్చకాయల సోమిరెడ్డి చక్రధర్ రెడ్డి నాగబాబు మారంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విలాస ఉత్సవం

**ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న దసరా మండపం**

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



భద్రాచలం పుణ్యక్షేత్రంలో నిర్వహించే విలాసోత్సవాలు అట్టహాసంగా బుధవారం ఆరంభమయ్యాయి బ్రహ్మాండ నాయకుడు సంధ్యా సమయంలో కోవెల నుంచి ఊరేగింపుగా బయలుదేరడంతో జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ వందలాది భక్తులు నీరాజనాలు పలికారు. సీతారామ లక్ష్మణులను పల్లకిలో మోసేందుకు భక్తులు ఉత్సాహం కనబరిచారు అడుగడుగునా భక్తుల భజనలు, కోలాటాల మధ్య దస రమంటపానికి స్వామి వారు వేంచేయగా ప్రాంతమంతా ఆధ్యాత్మికతతోను, భక్తజనం ప్రణవిల్లింది. గానము సాంస్కృతిక ప్రదర్శనలతో చిన్నారులు నాట్య ప్రదర్శనలతో స్వామివారికి సేవ



జరిపారు. మంగళ వాయిద్యాలు వంత్రోచ్చారణల నడుమ ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక నెలకొన్నది వైదిక పెద్దలు వేదాలను పఠించి దర్బారు సేవను నిర్వహించారు. ఇట్టి విలాసోత్సవంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కాంతారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతరం పలువురు ప్రముఖులు డాక్టర్ బి సుబ్బరాజు, ఎస్ ఎన్ వి రామారావు , డాక్టర్ పి రమేష్ తదితరులు స్వామివారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి రమాదేవి పర్యవేక్షించి సహకారం అందించారు

# ప్రతి పేదవాడికి పథకాలు అమలు

**పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**దళారులకు డబ్బులు ఇవ్వద్దు మోసపోవద్దు...**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

*బూర్గం పహాడ్, జనవరి22, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలవుతాయని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఇర వెండి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అమలు చేస్తూ వస్తుందని నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. రైతులకు పెద్దపీట వేస్తూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ రైతులు పండించిన ధాన్యంకు బోనస్ అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుక రోజే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నాలుగు సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రతి ఇంటిని సర్వే చేసి అర్హులను గుర్తించి గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేసి ఇందిరమ్మ



ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12000 రూపాయలు, రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి 12,000 రూపాయలు, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేయబోతున్నామని తెలిపారు. పథకాలు అమలు విషయంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా అధికారుల సర్వే ప్రకారం వివరాలు సేకరించి గ్రామ పెద్దల సమక్షంలో ,ఇందిరమ్మ కమిటీ సమక్షంలో నిరుపేదలను ఎంపిక చేస్తున్నామన్నారు. వికలాంగులు, వితంతులు, ఒంటరి మహిళలు, ఇల్లు లేని నిరుపేదలు, ఇల్లు కాలిన బాధిత కుటుంబాలు, పూరి గుడిసె ఉండి సెంటు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో మంజూరవుతాయని అన్నారు. ఏడాదికి 3500 చొప్పున ఐదు సంవత్సరాలకి 17500 ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి మంజూరు కావటం కాకుండా పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీలో ఉండటంతో మంత్రులు సహకారం తో మరికొన్ని అదనంగా ఇల్లు మంజూరు చేయిస్తానని అందుకుగాను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసినటువంటి పేర్లు కాకుండా ఇంకా ఎవరైనా అర్హత కలిగిన వారుంటే పంచాయతీ కార్యాలయంలో , మండల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి పథకాలు మంజూరు కాకపోతే నేరుగా తనను కలవచ్చని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందించే దానిలో తానెప్పుడు ముందుంటానని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబం పాలన తో ప్రజలను నట్టేట ముంచారని ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా తయారుచేసి ప్రతి కుటుంబం మీద అప్పును మోపి కాలం వెళ్లదీశారన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పులు తెలంగాణగా చేసి నిలువన దోచుకున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులను తీర్చుకుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ప్రకారం తూచా తప్పకుండా అమలు చేస్తూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ ఇందిరమ్మ రాజ్యం అందరి ఇంట వెలుగులు నింపేలా పాలనను కొనసాగిస్తున్నామన్నారు. ...దళారులను నమ్మొద్దు.. గత ప్రభుత్వం ఎలాంటి గ్రామసభలు లేకుండా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులలో కొన్ని పథకాలు అమలు చేసే దాంట్లో స్వార్థంతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. దళారులను తయారుచేసి పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారని అలాంటి వారికి ప్రజా ప్రభుత్వంలో అవకాశం లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి పథకాలకు ఏ ఒక్కరైనా సరే డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై కేసులు పెట్టటానికి వెనకాడ మని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పథకాలకు ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి సునీల్ శర్మ, రెవెన్యూ శాఖ అధికారి నరసింహారావు, వివిధ శాఖ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 22, ప్రభాత వార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని కల్గించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం అర్చీ నిర్మాణ విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. రోగులకు అందించే భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ భవనం వైపు, పరిపాలన భవనం వైపున సిసి రోడ్ల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని ప్రధాన ద్వారం వద్ద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏ విభాగం ఎక్కడుందని విషయంపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రోగుల సహాయకులకు తెలపాలని అన్నారు. ఆస్పత్రికి 10 ఏసీలు, రేడియాలజీ పోస్టులు వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రి నుంచి రోడ్డు అవతలకు మెడికల్ కళాశాలకు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్, ఆర్ఎంఓ డా. రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి. పార్వతమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 22 ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును 46వ డివిజన్ కి సంబంధించిన లబ్ధిదారుడు బుగ్గ బీరయ్యకి 46వ డివిజన్ కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరోగ్య రీత్యా సమస్యలు ఎదురైనప్పుడు వైద్యం కోసం ఆస్పత్రులలో చికిత్స చేయించుకొన్న వారి ఆర్థిక సహాయం గా గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సిఫారసు మేరకు సీఎం గారి సహాయ నిధి నుండి వారు రూపాయలు రూ..60,000/ అక్షరాల అరవై వేల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ రజ్జి, నగర కాంగ్రెస్ వీతీది సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య నాయకులు కాటం యాదయ్య , తొగరు భాస్కర్, మాలిగ గౌరీశంకర్, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దె నాగేశ్వరరావు, శనిగరం ఉప్పలయ్య, మంగ యాదయ్య, గోనెల రవిశంకర్, తుపాకుల మధు, ఎమ్మె రామకృష్ణ, రేగు రవీందర్, షేక్ నజీర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 22, ప్రభాతవార్త**



సైన్స్ ప్రాజెక్ట్‌లో వరుసగా 2వ సంవత్సరం కూడా జాతీయ స్థాయికి ఎంపిక కావటం అద్వితీయమని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందించారు. స్థానిక శ్రీనగర్‌కాలనీ లోని రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు సి.హెచ్.అన్విత ఎ.చరితలు ఇన్‌స్పైర్ మానక్ 2023లో పాల్గొని ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలలో విజయాన్ని సాధించి, జాతీయస్థాయికి ఎంపికై మరోసారి విజయ పతాకం ఎగురవేశారు. ఇన్‌స్పైర్ మానక్ 2023లో జాతీయస్థాయికి ఎంపికైన ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను రూపొందించిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు , యాజమాన్యాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందించి, భహుళ అంతస్థుల భవనాలను నిర్మించే కార్మికులకు ఉపయోగపడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి పనులను సురక్షితంగా చేసుకోవడానికి వినూత్న ఆలోచనలతో సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఎంతో విలువైంది అన్నారు. కార్మికులకు ఉపయోగకం మైనదని, ఖమ్మం జిల్లా నుండి సైన్స్ ప్రాజెక్ట్‌లో వరుసగా 2వ సంవత్సరం కూడా జాతీయస్థాయికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు ఎన్నిక కావటం అద్భుతమని అభినంది స్తూ, విద్యార్థులు జాతీయస్థాయిలో విజయాన్ని సాధించి ఖమ్మం జిల్లా పేరును నిలపాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపించే విధంగా విద్యాభోదన చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## 22 డివిజన్లో జరిగిన వార్డు సభలో పాల్గొన్న కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 22 ప్రభాత వార్త**



మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 22 డివిజన్లో ఏర్పాటు చేసినటువంటి వార్డు సభలో పాల్గొనడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితా ని డివిజన్లోని వార్డు సభలో తెలియజేయడం జరిగినది ఈ లిస్టులో లేనివారిని మరల ఇందిరమ్మ ఇళ్ల కోసం రేషన్ కార్డు కోసం దరఖాస్తుల స్వీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు . ఈ వార్డు సభలో హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, వార్డు ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు

### రఘునాధపాలెం కాంగ్రెస్ అడక్ కమిటీ కన్వీనర్ వాంకుడోత్ దిప్లా నాయక్

**రఘునాధపాలెం జనవరి 22 ప్రభాత వార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్ర క్రమంలో గ్రామసభలు సభలను ఉద్దేశించి రఘునాధపాలెం కాంగ్రెస్ మండల కన్వీనర్ దీప్లా నాయక్ ప్రభాత వార్తతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులను వార్డ్ సభలో ప్రజల మధ్యలో వార్డు ఆఫీసర్ల సమక్షంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కళ నెరువరుతుదనిఅన్నారు. రేషన్ కార్డులు, ఖాళీ స్థలాలకు లోను, ఇందిరమ్మ ఇల్లాస్థలం. ఈ ప్రజా పాలన కార్యక్రమం నిరంతరంగా ఉంటుందన్నారు. లబ్ధిదారులు జాబితాలలోవారి పేరు, రాలేదని ఆందోళన చెందకూడదని అన్నారు. వార్డు సభలో మరల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24 వ తారీకు వరకు. నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు. పథకాలను ఈనెల 26వ తారీకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు అందబోతుందని తెలిపారు.

## బేటి బచావో .. బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

**ఖమ్మం జనవరి 22, ప్రభాత వార్త:**




బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు వీధిది గవర్నమెంట్ హైస్కూల్లోజిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ, డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి సమ్రీన్ బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారత జిల్లా సమన్వయకర్త ఎస్.డి. సమ్రీన్ జెండర్ స్పెషలిస్ట్, పి. ప్రమీల ఎస్.ఎఫ్.ఎల్ కే. సతీష్, అకౌంట్ అసిస్టెంట్, అక్బర్ సలీమ్, టి.నాగేంద్ర, హెచ్ ఎం. రాజేంద్ర ప్రసాద్ , టీచర్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, శక్తి సదన్ సూపరింటెండెంట్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రతినిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

- పినపాక నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు
- మణుగూరు ప్రజాగ్రామసభల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 : ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలనేదే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలోని తోగ్గూడెం పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన



గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 4సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని, అర్హులైన నిరుపేదలకు అందజేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రతి పేద, బడుగుబలహీన కుటుంబాలకు ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం రోజున హక్కు పత్రాలు అందజేసేవిధంగా కృషిచేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరువచ్చాయని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రజాపాలన గ్రామసభలలో ప్రజలే అర్హులను గుర్తించాలని, పార్టీలకు అతీతంగా అన్ని పథకాలు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగొర్రెను చంపిన ఇద్దరు అరెస్ట్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



మణుగూరు మండలంలో కొండగొర్రెను చంపిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు మణుగూరు ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ పి.ఉపేంద్ర బుధవారం తెలిపారు. ఈ నెల 20న విశ్వసనీయ సమాచారం మేరకు మణుగూరు మండలం కూనవరం రైల్వేగేటు సమీపంలో దీపక్ కూల్‌డ్రింక్ షాపు నందు తనిఖీ చేయగా.. కొండగొర్రె మాంసం 2కేజీలు లభ్యమైందన్నారు. ఈ కేసును విచారించగా.. మణుగూరు మండలం బుగ్గ గ్రామంలో వజ్జా సారయ్య అనే వ్యక్తి కొండగొర్రెను చంపి మాంసాన్ని బోశెట్టి కౌసల్యకు విక్రయించడం జరిగిందన్నారు. అడవి జంతువు మాంసం కొనుగోలు చేసినందుకు బోశెట్టి కౌసల్యను, కొండగొర్రెను చంపినందుకు వజ్జా సారయ్యలను అరెస్ట్‌చేసి బుధవారం మణుగూరు కోర్టులో హాజరుపరచగా వారిద్దరికీ మెజిస్ట్రేట్ 14రోజుల రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. అడవి జంతువులను వేటాడడం, మాంసం కొనుగోలుచేయడం వైల్డ్‌లైఫ్‌యాక్టు 1972 ప్రకారం నేరమని, ఎవరైనాసరే అడవి జంతువులను వేటాడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అడవి జంతువులను వేటాడినా, చంపినా వారి సమాచారాన్ని ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులుగా పప్పుల మణికుమార్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



జాతీయ మాలమహానాడు మణుగూరు మండల అధ్యక్షులుగా పప్పుల మణికుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి తెలిపారు. బుధవారం ఆ సంఘం సమావేశాన్ని మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల అధ్యక్షులుగా మణికుమార్, ప్రధాన కార్యదర్శిగా పీర్నాకి ఉపేందర్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. జాతీయ మాలమహానాడు సంఘం బలోపేతానికి కృషిచేస్తామని, తమపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి, జిల్లా కమిటీసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల విరాళం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



మణుగూరు పట్టణంలోని ఎక్స్‌లెంట్ హైస్కూలు విద్యార్థులు బుధవారం సోచ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారికి రూ.31వేల విలువైన చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాదర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామాజిక సేవాస్ఫూర్తి ఉల్లాసభరితంగా పెరుగుతున్నందుకు ఎంతగానో గర్విస్తున్నామన్నారు. ఇదే ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. డైరెక్టర్ యూసఫ్, చైర్మన్ యాకూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు వెంకట్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ జి.భానుమతి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



మణుగూరు, అశ్వాపురం మండలాలలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ జి.భానుమతి బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలంలోని మానవీయ వృద్ధుల ఆశ్రమం, ఆరిఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమాలను సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో మాట్లాడి వారి కుటుంబాలకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మణుగూరు మండలంలోని బాలవెలుగు పాఠశాల, బాలలసదనంలను సందర్శించి అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా న్యాయసేవ న్యాయవాది నిరంజన్‌రావు, మణుగూరు లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, న్యాయవాది కుర్మా విజయారావు, పారాలీగల్ వాలంటరీలు షేక్ షాహీన్, బాడిశ భిక్షం, జానకిరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదరులకు ఉత్తమసేవలు అందించడమే లక్ష్యం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :




వినియోగ దారులకు ఉత్తమమైన సేవలు అందించడమే లక్ష్యమని భారత టెలికాం ప్రాధికార సంస్థ ట్రాయ్ కాగ్ సభ్యులు రాపూరి ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో షేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. 1997లో టెలికాం వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్టు తీసుకువచ్చారని, టెలికాం రంగంలో ప్రపంచంలోనే భారతదేశం రెండవస్థానంలో ఉందని, వినియోగదారులకు ఉత్తమసేవలు అందించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్‌లో 2006 నుంచి పోర్టబులిటీ అవకాశాన్ని కల్పించినట్లు, 2025నాటికి దేశవ్యాప్తంగా 7లక్షల గ్రామాలలో ఇంటర్నెట్‌సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఐడియా, బీఎస్‌ఎన్‌ఎల్, జియో, ఎయిర్‌టెల్ ఆధారిత సంస్థలు సేవలు అందజేస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులకు ఏవిధమైన లోపాలు వచ్చినప్పుడు ఎవరికి ఫిర్యాదుచేయాలి, అవసరమైన వ్యాపార ప్రకటనలకు సంబంధించి కాల్స్, ఎస్‌ఎంఎస్‌లను నియంత్రించే అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, లెక్చరర్లు వీణ, సాంబమూర్తి, భాస్కర్, నవీన్, అంకిత్‌కుమార్, ప్రసాద్, ఇస్మాయిల్‌పాష, ప్రవీణ్‌కుమార్, రమేష్, సైదులు, రవితేజ, జానీమియా, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీలో రూ.12వేల స్కీమ్‌ను అమలుచేయాలి

- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



మణుగూరు మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజలకు రూ.12వేల స్కీమ్‌ను రాష్ట్రప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అమలుచేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని సీపీఎం శ్రామికభవన్‌లో మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ ప్రజలకు రూ.12వేలు ఉపాధిహామీ పథకం కార్డు ఉంటేనే ఇస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ గ్రామాల ప్రజలపట్ల జిల్లాలోని ముగ్గురు మంత్రులకు అవగాహన లేదా అని ప్రశ్నించారు. అనేకసార్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి రాజుపేట, చినరావిగూడెం, అన్నారం, కమలాపురం, బాపనకుంట తదితర గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు ఉపాధిహామీ కార్డు ఉంటేనే రూ.12వేల పథకం వర్తిస్తుందని చెప్పడం దారుణమని ఇప్పటికైనా మున్సిపాలిటీ గ్రామాల ప్రజలను న్యాయం చేయాలన్నారు. మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశల రాములు, ములక ఉత్తమ్, సుధాకర్, గౌరి, నిర్మల, సత్యవతి, నర్సయ్య, మల్లేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభ

అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 22.



అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక పంచాయితీలో పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రేవతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ గ్రామసభ కు నెల్లిపాక పంచాయితీ కి ప్రత్యేక అధికారి యంపిఓ ముత్యాలరావు గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశం, గ్రామసభలో దరఖాస్తు చేసుకునే విధి విధానాలగురించి క్లుప్తం గా ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామసభ లో ఇందిరమ్మఇల్లు అర్హులు,నూతన రేషన్ కార్డు లు అర్హులు, రైతు భరోసా అర్హులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులు పేర్లు గ్రామసభ ప్రత్యేక అధికారులు గ్రామసభ లో వారి పేర్లు వివరించారు. మరియు అర్హుల లిస్ట్ లో అర్హత ఉండి పేర్లు రాని వారి నుండి గ్రామసభ లో దరఖాస్తు లు స్వీకరించారు. గ్రామసభ లో నాలుగు పథకాలకు కొత్తగా వచ్చిన దరఖాస్తు లు ఇందిరమ్మ ఇళ్ల కోసం కొత్తగా 30 దరఖాస్తు లు, నూతన రేషన్ కార్డు కోసం 20 మంది దరఖాస్తులు, రేషన్ కార్డు లో పేర్లు నమోదు కోసం 20 మంది దరఖాస్తు లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 20 మంది దరఖాస్తు లు నూతనంగా దరఖాస్తు లు చేసుకున్నట్లు నెల్లిపాక పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు. పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రేవతి, యంపిఓ ముత్యాలరావు, ఆర్ఐ లావణ్య, ఏఈవో రమాదేవి, టిఏ స్వరూపరాణి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, భువన్ సంతోష్, జగన్, సావిత్రి, దుర్గ, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ రాష్ట్రానికి ఆదర్శం..

## పెండింగ్ పనులను పూర్తి చేస్తాం:

## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, జనవరి 22, ప్రభాతవార్త:

ఇల్లెందు మున్సిపాలిటీలో పాలకవర్గం ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఇల్లందు పట్టణంలో 40 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఇల్లందు మున్సిపాలిటీని మూడుసార్లు రాష్ట్రస్థాయిలో, రెండుసార్లు జాతీయస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా నిలిపి అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధిలో అన్ని మున్సిపాలిటీలకు దీటుగా ముందుకు నడిపారన్నారు. 16 మంది మహిళా కౌన్సిలర్ అయినప్పటికీ అనుత్యం వార్డులోని సమస్యలపై పోరాటం చేసి హామీలను నెరవేర్చేందుకు కృషి చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోకుండా చివరి



సమావేశమైనప్పటికీ సమస్యలను పరిష్కరించేందుకు చేస్తున్న కృషిని ప్రజలు మర్చిపోలేరన్నారు. ప్రస్తుత పాలకవర్గం వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తిరిగి తమ స్థానాలు పదిలపరుచుకునేందుకు విశ్రమించకుండా ప్రజలతో మమేకమై ముందుకు నడవాలని కోరారు. చివరి సమావేశంలో కౌన్సిల్ సభ్యులు చెప్పిన ప్రతి సమస్యను, పట్టణంలో మధ్యలో నిలిచిన అభివృద్ధి పనులను నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పట్టణంలోని 24 వార్డులలో కౌన్సిల్ సభ్యుల అభ్యర్థన మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ, కలెక్టర్ చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా సింగరేణి ప్రాంతమైన ఇల్లెందులో మరో 76 జీవోను తీసుకొచ్చి ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామన్నారు. అనంతరం పాలకవర్గాన్ని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు... రాష్ట్ర రెవెన్యూ, గృహ



నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు మండలంలోని లలితాపురం నుంచి సుభాష్ నగర్ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోటి రూపాయలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. బుగ్గ వాగుసుందరీకరణ, గోవింద్ సెంటర్ నుంచి చెరువుకట్ట వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్, స్విమ్మింగ్ పూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మున్సిపాలిటీ గెస్ట్ హౌస్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టిజిఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, పిఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎఫ్ఓ కృష్ణ, మున్సిపల్ చైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కమిషనర్ శ్రీకాంత్, ఎమ్మార్వో కోట రవికుమార్, డి.ఎస్.పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## యోగాతో మానసిక ప్రశాంతత.



. ఇల్లందు, జనవరి 22, ప్రభాతవార్త:

విద్యార్థులు యోగ చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకొని మానసిక ప్రశాంతత తో మంచిగా చదువుకోవడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వర రావు అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న హార్ట్ ఫుల్ నెస్ హెల్ప్ ప్రోగ్రాం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తప్పకుండా యోగా చేయాలన్నారు. విద్యార్థులు సమయం విలువ, ప్రాముఖ్యత తెలుసుకొని ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ నోడల్ కోఆర్డినేటర్ మాధురి, అధ్యాపకురాలు నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ జాన్, విలియం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వాడకం రైతులకు లాభదాయకం

### భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానాలపై అవగాహన అలవర్చుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు.అనంతరం స్థానిక రైతు వేదికలో రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ అపరాలు మరియు వరి పథకం) క్రింద భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు.భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానాలపై రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.భూమిలో వేయుట రెండు కిలోల జీవన ఎరువును 200 కిలోల పశువుల ఎరువుతో కానీ వాళ్ల పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆకదుక్కిలో అంటే విత్తిన




వెంటనే నీటి తడిచి సమానంగా చల్లుకోవాలి.నారును ముంచి వాడే పద్ధతి నారుమడి పంటలలో ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.ఒక కిలో జీవన ఎరువు పిఎస్బి (పిఎస్‌బి) పోడిని పది లీటర్ల నీటిలో (1:10 నిష్పత్తిలో) బాగా కలిపి ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలను ద్రావణాల్లో మునిగేలా 15 నుంచి 30 నిమిషాల పాటు ఉంచవలేను.ఈ విధంగా వరి కూరగాయల పంటలలో అన్ని రకాల పంటలలో పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా వలన ఉపయోగాలు పిఎస్‌బి జీవన ఎరువులు భూమిలో వేయడం వలన రసాయన ఎరువైనా భాస్వరం కు అయ్యో ఖర్చును 20 నుంచి 30 శాతం వరకు తగ్గించవచ్చును.జీవన ఎరువులోని సూక్ష్మజీవులు వలన విత్తనం త్వరగా మొలకెత్తి ప్రక్క వేళ్ళు ఎక్కువగా వస్తాయి.పిఎస్‌బి జీవన ఎరువులు వాడడం వలన అధిక దిగులు పొందే అవకాశం ఉన్నది.జీవన ఎరువులు వాడడం వలన రసాయన ఎరువులకు అయ్యో ఖర్చు తగ్గించవచ్చును.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి బి.శ్రీ కన్య, రైతులు అంతోటి అచ్చయ్య, అజ్మీరా రాందాస్, భూక్యా సీత రాములు, అజ్మీర అర్జున, సామ సంజీవరెడ్డి, గండమాల చంద్రావు,కన్నమాల రాంబాబు,ముప్పాల రాము,బియ్యని వినయ్‌కుమార్,కాలంగి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## ప్రజలు ఆందోళన చెందొద్దు

### అర్హులైన వారందరూ పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చు

### జెడిఎ డి.పుల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్

కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియని జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి.తారా దేవి అన్నారు.కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో



బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో వారు పాల్గొని ప్రభుత్వ పథకాల అమలును వివరించారు.అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు.నాలుగు పథకాల ప్రాథమిక అర్హుల జాబితాను నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు.ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహా,ఆర్ఐ బి.సక్రు నాయక్, ఇందిరమ్మ కమిటి సభ్యులు దొడ్డిగర్ల సుందరం,అజ్మీర రాందాసు నాయక్,అజ్మీర అర్జున్,కొర్ర ద్వాళి,ఎన్నమాల సుశీల,భూక్యా సీతారాములు,పీసా సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభతవార్త :

చర్లోని లక్ష్మీకాలనీకు చెందిన సోమిశెట్టి జగన్, నర్మద దంపతులు కుమార్తె ఆరాధ్యకు మెదడులో రక్తం గడ్డ కట్టి తీవ్ర అనారోగ్యం చెందడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు సర్జరీ చేయాలని చెప్పడం జరిగింది. ఆర్థిక ఇబ్బం దుల కారణంగా సర్జరీ తదుపరి ఖర్చుల కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన రూ.12వేలను శేశెట్టి సాంభ శివరావు చేతుల మీదుగా బుధవారం చర్ల లోని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సంస్థ చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ విద్య, వైద్యం కు అల్లాడుతున్నపేదప్రజలకు సాయ ప డడంలో మీ కోసం మేము న్నాం సంస్థఎల్లప్పుడూ ముందుం టుందని, ఇప్పటి వరకు సుమారు 200 మందికి పైగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. సంస్థ చేస్తున్న ప్రతీ సేవా కార్యక్ర మంలోనూ వెన్నంటి నడిపిస్తున్నదాతలందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కుంజా శ్రీను, నాయు డు, దొడ్డ ప్రభుదాస్, శిరిపురపు శివ, పాశికంటి సంతోష్, రాము, సూరిబాబు, రామ్మోహన్, నల్లగట్ల ప్రేమ్ సాగర్, పంపన రాము తదితరులు పాల్గొన్నారు.

# రసాభసగా ప్రజాపాలన గ్రామ సభలు

### గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు
### ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికపై గందరగోళం
### చేతులెత్తేస్తున్న అధికార యంత్రాంగం

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

ఎంతో ప్రతిష్మాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలు రసాభసగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న పథకాల అమలుకై చేపట్టిన లబ్దిదారుల ఎంపిక గ్రామ సభలు 2వ రోజైన బుధవారం మండలంలోని ఊట్లపల్లి, ఆసుపాక, అచ్యుతాపురం, అనంతారం, మల్లాయిగూడెం, నందిపాడు, నారంవారిగూడెం, పాత రెడ్డిగూడెం, రామన్నగూడెం పంచాయతీల్లో



జరిగాయి. ఈ గ్రామసభల్లో అధికారులు ప్రకటిస్తున్న అర్హుల పేర్లపై ప్రజలు మండి పడుతున్నారు. సర్వే సమయంలో తీసుకున్న అంశాలకు, ఇప్పుడు గ్రామ సభల్లో అధికారులు చెబుతున్న పేర్లకు సంబంధం లేదని అర్హులను వదిలేసి అనర్హులను ఎంపిక చేస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఆసుపాక పంచాయతీలో జరిగిన గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీయడం జరిగింది. అధికారులు చదివి వినిపించిన లిస్టుల్లో మా పేర్లు ఎందుకు లేవని ఆందోళన చేశారు. దీంతో కొన్నిచోట్ల పోలీస్ పహారా నడుమ గ్రామ సభలు



నిర్వహించారు అధికారులు. ఇక ఊట్లపల్లిలో జరుగుతున్న గ్రామ సభలో అధికారులు చేతులెత్తేశారు. ప్రజల నిరసనలకు సమాధానం చెప్పలేక మధ్యలోనే గ్రామసభను ముగించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక విషయంలో గ్రామ సభలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమౌతున్నాయి. పలుచోట్ల సర్వే మరలా జరిపి అర్హులను గుర్తించాలని డిమాండ్‌చేస్తున్నారు.

# అనర్హులకే అందలం...- సంక్షేమ పథకాల జాబితాలో కానరాని అర్హుల పేర్లు

### - గ్రామసభల్లో గందరగోళం
### - ఆందోళనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు
### - సర్దిచెప్పే పనిలో పడ్డ అధికారులు
### - రసాభాసగా కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు

*కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:*

"ప్రజాపాలన గ్రామసభల పేరుతో ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి గ్రామసభలో వారి పేర్లను చదివి వినిపించి అందరి ఆమోదం తీసుకునేందుకు గత రెండు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు జరుగుతున్నాయి.".. అయితే ఈ గ్రామసభలు అనిర్న చోట్ల గొడవలు, రసాభాస, గందరగోళంగానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.



వాపోతున్నారు. తమను అర్హుల జాబితాలో ఎందుకు చేర్చడం లేదంటూ నిలదీస్తున్నారు. దీంతో అధికారులు చేసేదేమీ లేక మరలా ధరఖాస్తులు చేసుకోండి అంటూ చావు కబురు చల్లగా చెప్పినట్లుగా తాము తప్పించుకునేలా

మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో జరిగిన గ్రామసభను ప్రజలు అడ్డుకొని గొడవ చేయడంతో స్వయంగా ఆర్డీవో గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ప్రజల స్థితిగతులను పరిశీలించి అర్హులైన ప్రతీ ఒక్కరికీ





అర్హులకు ఎలాంటి పథకాలు రాకుండా అనర్హులు, అన్ని విధాలుగా ఆర్థికంగా స్థిరపబడిన వారు, కొన్ని చోట్ల అయితే ప్రభుత్వ ఉద్యోగులకు, గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి సైతం ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చారంటూ ప్రజలు ఆందోళనకు దిగుతున్నారు. అర్హులను కాదని అనర్హులకు అందలం ఎక్కించడం సరికాదని

మరలా ధరఖాస్తు చేసుకోండని చెప్తున్నారంటూ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు కమిటీ సభ్యులు ఎలా, ఏ విధంగా పరిగణలోకి తీసుకొనిఅర్హుల జాబితాను తయారు చేశారో అర్థం కావడం లేదంటూ ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు. రెండవ రోజు బుధవారం చుంచుపల్లి

ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 35వ వార్డులో, జూలూరుపాడు మండలం కొమ్ముగూడెంలో ఇలా అన్ని చోట్ల జరిగిన గ్రామసభల్లో గొడవలు, గందరగోళం నడుమ కొనసాగుతున్నాయి. ప్రజలు మాత్రం మరలా ధరఖాస్తులు చేసుకునే పనిలో పడ్డారు.




### జీవోనెంబర్ 64 అమలును నిలిపివేయాలి



*దమ్మపేట, జనవరి 22 ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేసే డైలీవేజ్ వర్కర్‌ల వేతనాలు తగ్గించే జీవో నెంబర్ 64 అమలును నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. సంబంధిత డిమాండ్‌పై ఈనెల 24న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో అందజేశారు. ఈమేరకు మండలంలోని పెద్దగొల్లగూడెం పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో డైలీవేజ్ కార్మికులను ఉద్దేశించి అర్జున్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం కార్మికుల వేతనాలలో ఒక నెలకు రూ.14వేలకు పైగా వేతనం తగ్గించడం అంటే కార్మికుల పొట్టలు కొట్టడమేనని అన్నారు. జీతాలు పెంచుతామని, పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచడం మాట పక్కనపెట్టి వస్తున్న జీతాన్ని సగంకు పైగా తగ్గించడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే జీవో నెంబర్ 64ను ఉపసంహరించుకోవాలని, డైలీవేజ్ వర్కర్‌లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, రామలక్ష్మి, రత్తమ్మ, గోవిందమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### అసైన్డ్‌భూములు గుర్తించి కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వాలి



*దమ్మపేట, జనవరి 22 ప్రభాతవార్త:*

నిషేదిత జాబితాలో ఉన్న 1458సర్వేనెంబర్‌లో ఉన్న అసైన్డ్ భూములు గుర్తించి, అర్హులు అయిన వారికి కొత్త పాస్ పుస్తకాలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వర్తింపచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనేత వాడె వీరాస్వామి కోరారు. ఈ మేరకు బుధవారం దమ్మపేట తహశీల్దార్ వాణికి లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేశారు. 1458 సర్వే నెంబర్ భూములపై త్వరలో సమగ్ర సర్వే చేసి బాధిత రైతులకు న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సోయం వినయ్ కుమార్, వాడె నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో మంచి పాలన అందించారు

### పాలకవర్గాన్ని సన్మానించిన కేటీఆర్

*సత్తుపల్లి జనవరి 22 ప్రభాత వా ర్త*

సత్తుపల్లి మున్సిపాలిటీ లోని ఐదు సంవత్సరాలు ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన పారదర్శకంగా అందించారని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించారు. సత్తుపల్లి మున్సి పాలిటీ పాలకవర్గం ఈనెల 27వ తారీకు తో పదవీకాలం ముగుస్తుండటంతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్ ఆధ్వర్యంలో పాలకవర్గ కౌన్సిల్ సభ్యులు బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్లో మాజీ మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని వారితో పాటు పాలకవర్గ కౌన్సిలర్స్ ను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్ తో పాటు మాజీ గ్రంథాలయ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు ఉమా మహేష్ రావు కౌన్సిలర్స్ షేక్ చాందపాషా అద్దంకి అనిల్ జి రఘు టి ఆనంద్ రావు పలువురు కౌన్సిలర్లను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు.



## భూమి లేని పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

### ప్రజా సమస్యలపై ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో మహా ధర్నా

వైరా, జనవరి22,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలు ప్రకటించి 13 నెలలు అవుతున్నా నేడు గ్రామసభలు పెట్టి అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా అనేక కొర్రీలు పెడుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల పక్షాన ఆలోచించి భూమి లేని పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేసి ఇళ్ళు లేని పేదలందరికి రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు(ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం వైరా బోడేపూడి భవన్‌లో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం సుంకర సుధాకర్ అధ్యక్షతన



జరిగింది. ఈ సమావేశంలోపోతినేని సుదర్శన్‌రావుతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం(ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలు అమలు కొరకు ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో మహా ధరానన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా అందని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని కోరారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జనవరి25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతు సిపిఐ(ఎం) రాష్ట్ర నాల్గో మహసభ సందర్భంగా 25వ తేదీన జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని వైరా నియోజకవర్గంలో అత్యధిక పంచాయతీలో సిపిఎం గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, కె.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరరావు, బానోతు బాలాజీ, వజ్జా రామారావు, దొడ్డపనేని కృష్ణార్జున్‌రావు, తాతా పద్మ, కొండబోయిన ఉమావతి, బోయినపల్లి శ్రీనివాసరావు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా మారుతున్న గ్రామసభలు అభ్యంతరాలు

### బహిరంగంగా తెలపడం పట్ల ఆక్షేపణ
### కోమట్ల గూడెంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై దాడి
### దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

కారేపల్లి, జనవరి22 (ప్రభాతవార్త)

సింగరేణి మండలం లో నాలుగు పథకాలపై నిర్వహిస్తున్న గ్రామసభలు రసాభాసగా మారుతున్నాయి. కోమట్ల గూడెం గ్రామసభలో అధికారుల ముందట ఇందిరమ్మ ఇళ్ల జాబితా విషయంలో నెలకొన్న వివాదం ఫలితంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై దాడి చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొందిబుధవారం మండల వ్యాప్తంగా జరిగిన గ్రామసభల్లో ఒకటి రెండు మినహా దాదాపుగా అన్ని సభల్లో ప్రజలు అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గుంపెళ్ళ గూడెం, కోమట్ల గూడెం, కొమ్ముగూడెం, సీతారాంపురం, ఎర్రబోడు, కమలాపురం, పాత కమలాపురం, మాణిక్యారం, ఎర్రబోడు, రేలకాయలపల్లి, పోలంపల్లి, తొడిదల గూడెం గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాల కోసం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. అయితే



గ్రామసభలలో ప్రధానంగా అభ్యంతరాలు గ్రామస్తులు తెలపాలని అధికారులు పేర్కొనడం పట్ల గ్రామస్తుల నుంచి ఆక్షేపణలు, ఆగ్రహాలు వెల్లువెత్తాయి. సర్వే చేసేటప్పుడే ప్రభుత్వం వద్ద అన్ని రకాల వనరులు ఉన్నాయని, వాటితో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాల్సింది పోయి, గ్రామస్తులను అభ్యంతరాలు తెలపమనడంతో గ్రామంలో గొడవలు జరిగే పరిస్థితి నెలకొంటుందని వాపోయారు. . కాగా కోమట్ల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లు వెల్లడించిన అనంతరం గ్రామస్తులు ఆగ్రహానికి గురై మీకు అనుకూలమైన వారి పేర్లు వచ్చే విధంగా జాబితా తయారు చేసుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేసి ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై దాడి చేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే అక్కడున్న అధికారులు, గ్రామస్తులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. సీతారాంపురంలో సైతం ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారి పేర్లు అధిక సంఖ్యలో ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాలో రాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలో పలువురు అధికారులు మాట్లాడుతూ ఎవరైతే జాబితాలో పేర్లు రాలేదో వారందరూ ప్రజా పాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియ గా ఉంటుందని ఎవరు భయపడాల్సిన పనిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేందర్, ఎంపీడీవో జి సురేందర్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిఓ రవీంద్రప్రసాద్, ఆయా పంచాయతీల కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు గాంధీనగర్లో (కోమట్ల గూడెం) గ్రామసభలో వేదిక పైన ఉన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాప చంద్రశేఖర రావు ను ఎందుకు వేదికపైన ఉన్నావని ఈసాల వెంకన్న ఎల్ల బుచ్చయ్య అనే వ్యక్తి సభాముఖంగా పైకి వెళ్లి గల్లా పట్టి చేయి చేసుకోవడం వలన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజారాం తెలిపారు. గ్రామ సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు కారకులైనచో వారిపై చట్టరీత్యా చర్య కోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రజా ప్రభుత్వ పాలనపై ప్రజల తిరుగుబాటు....?

గ్రామ సభల్లో ఆగని ప్రజా తిరుగుబాటు నిరసన జ్వాలలు...!

### సిద్ధిక్ నగర్లో టెంట్ కూల్చి వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు.

.కొణిజర్ల జనవరి 22 (ప్రభాత వార్త) :

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారుల తీరుపై ఆయా గ్రామాల ప్రజలు, పలు పార్టీల నాయకులు చేసిన నిరసనలు ప్రజా ప్రభుత్వ పాలనపై ప్రజలు చేసిన తిరుగుబాటు నిరసన ప్రత్యక్ష నిదర్శనమైనది. కొణిజర్ల మండల పరిధిలో ప్రజాపాలన గ్రామసభలు రెండవ రోజు (బుధవారం) కూడా ఆయా గ్రామాల ప్రజలు,వివిధ పార్టీల నాయకులు భారీ స్థాయిలో హాజరై ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలు అధికారుల ద్వారా తెలుసుకొనగా అతి తక్కువ మంది మాత్రమే అర్హులైనట్లు తెలుపగా, మిగిలిన వారు మరి మా పేర్లు ఎక్కడ, మేము అర్హులము కాదా అని ఆయా గ్రామ సభలకు అధ్యక్షత వహించిన అధికారులను, స్థానిక అది నాయకులను ప్రజలు, పలు పార్టీల నాయకులు ప్రశ్నించి నిలదీయగా, సదరు లబ్ధిదారుల ఎంపికపై అధికారులు సరైన సమాధానం చెప్పకపోగా, మాకు కూడా తెలువదనే మాటతో వివరణ దాటవేయడంతో వక్కసారిగా ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి నిరసన తెలిపగా, గతంలో వైరా మున్సిపాలిటీలో విలీనమైన కొణిజర్ల మండలం పరిధిలో గల సిద్ధిక్ నగర్లో గ్రామస్తులు అధికారులు నాయకులు తీరుపై మండిపడి గ్రామ సభకు సిద్ధం చేసిన టెంటు ను కూడా కూల్చి నిరసన వ్యక్తం చేయడం ప్రభుత్వం పై ప్రజలు చేసిన ప్రజా వ్యతిరేక తిరుగుబాటుగా అర్థం చేసుకోవచ్చనేది నిదర్శనార్థం . ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, గ్రామస్థాయిలో ఉన్న అధికారులు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిజమైన అర్హులు ఎవరనేది పూర్తి స్థాయిలో సర్వే జరిపి నివేదిక సిద్ధం చేయకుండా, కొందరు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలకోసం వారు చెప్పినట్టు చేయడం జరిగిందా అనే అనుమానం వ్యక్తం చేస్తూ, అసలు ఇందిరమ్మ అభయ హస్తం పేదలకు అందదనే మానసిక భావనకు ప్రజలు వచ్చేటట్లు లబ్ధిదారుల ఎంపిక జరిపినట్లు సంబంధిత అధికారులు,నాయకులపై ఆవేదన, నిరసన, అనుమానం వ్యక్తపరిచినారు.ఇకనైనా ప్రభుత్వ పాలనాధికారులు నాయకులు మేల్కొకపోతే ప్రభుత్వంపై భారీ స్థాయిలో ప్రజా తిరుగుబాటు తప్పదనే సత్యాన్ని పాలకులు గ్రహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, ప్రజలు కోరినారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### నిరంతర ప్రక్రియల సంక్షేమ పథకాలు కొనసాగుతాయి!

### అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

కారేపల్లి జనవరి 22 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియల కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ ఓ ప్రత్యేక అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం కొత్త తండా, మంగలి తండా పంచాయతీలలో బుధవారం ఈ నెల 26వ తేదీన అమలు కానున్న నాలుగు పథకాలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. కొత్త తండా గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి హరి నాయక్ మంగళ్ తండా పంచాయతీ కార్యదర్శి మోహన్ బాబు పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎంపీ ఓ మాట్లాడుతూ జాబితాలోని లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలిపితే విచారణ నిర్వహించి అర్హులకు అవకాశం ఇస్తామన్నారు.. నాలుగు పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు వీటి పరిశీలనకై మండల పంచాయతీ స్థాయి అధికారులు నివేదిక తయారుచేసి జిల్లా అధికారులకు పంపుతామన్నారు.. జాబితాలో రానివారు ఎవరు ఆందోళన పడవద్దని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన యందు పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2023 2024 సంవత్సరంలో 20 రోజులపాటు ఉపాధి హామీ పనులు చేసిన వారి జాబితా కనుగుణంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పిసా కమిటీ సభ్యుడు ధారావత్ మంగీలాల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధారావత్ వినోద్ కే సురేష్ ఏ ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ



కారేపల్లి,జనవరి 22 (ప్రభాతవార్త)

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామని, ఎవరు అధైర్య పడాల్సి న పనిలేదని, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియఅని రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం ఇల్లందు పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే దిశగా కృషి చేయాలని ఇమ్మడితో తెలిపారన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు, దేగల ఉపేందర్,తోగర శ్రీను,దూడ అర్జున్ రావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థినికి ఎంపీఓ ఆర్థిక సాయం

కారేపల్లి,జనవరి 22 (ప్రభాతవార్త)

విద్యార్థిని ఆర్థిక పరిస్థితిని గమనించిన మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ కొంత ఆర్థిక సాయం అందజేశారు.మండల పరిధిలోని మంగళ తండ గ్రామానికి చెందిన ధరావత్ సురేష్ కూతురు దివ్య ఉన్నత చదువులకు రూ.1500 ఆర్థిక సాయం అందజేశారు.ప్రజా పాలన గ్రామసభలు దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన విద్యార్థిని దివ్య ఆర్థిక పరిస్థితి గమనించి కొంత ఆర్థిక సాయం చేసినట్లు ఎంపీవో తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సాయంగా విద్యార్థుల ఉన్నత చదువులకు చేదోడు వాదోడుగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు

# బేటీ బచావో.. బేటీ పడావో పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త: భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బేటీ బచావో బేటీ పఢావో పథకాన్ని 22 జనవరి 2015 లో ప్రారంభించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు ఈ పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పోస్టర్ల ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బేటీ బచావో బేటీ పఢావో లో ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న , సమాజంలో అంతర్లీనంగా ఉన్న వివక్షను పరిష్కరించడం కోసం సిబ్బంది పనిచేయాలన్నారు. ఆడపిల్లలను రక్షించడంతోపాటు లింగఆధారిత అసమానతలను తొలగిస్తూ ఆడపిల్లలకు సరైన పెరుగుదల , విద్యావకాశాలు, పుట్టుక కు సంబంధించి మెరుగైన అభివృద్ధికి అందరూ కృషిచేయాలని కోరారు. బాలికల భద్రత రక్షణ వంటి అంశాలపై ఎక్కువగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మునగాకు తరచూ తినడం వలన రక్తహీనతకు దూరమవుతారని మునగ మొక్కలు నాటడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టాలు గురించి వివరించి. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రేమ పేరుతో బాలికలు మోసపోకూడదని కోరారు. అవగాహన, ప్రేరణాత్మక మరియు స్ఫూర్తి దాయక విషయాలపై ఇంకా అవగాహన కార్యక్రమాలు నేటి నుండి మార్చ్ 8 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి స్వర్ణలత లెనీనా, బాలల సంరక్షణ అధికారి హరి కుమారి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ సంతోష రూప , టి ఎస్ డబ్ల్యు ఆర్ జె సి విద్యార్థినులు , భారతి , మాధవి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ జాహేద , సాహితీ , అకౌంటెంట్ ప్రియాంక, స్వాతి, మోనిక తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ పథకం అందరికీ ఇవ్వాలి..



. సత్తుపల్లి జనవరి 22 ప్రభాత వా ర్త....

. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని ప్రతి కూలి కుటుంబానికి అందే విధంగా చర్య చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి తాసిల్దార్ యోగేశ్వర రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సత్తుపల్లి మండలం రామానగరంలో బుధవారంజరిగిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ భూమిలేని పేదలందరికీ ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి దీనికి ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని ఉపాధి హామీ పథకంతో సంబంధం పెట్టడం వల్ల ఐదు వందలమంది కూలీలు నష్టపోతున్నారని గ్రామసభలో పాల్గొన్న ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సభలో కూలీలందరికీ ఈ పథకం ఇవ్వాలని తీర్మానం చేయించడం జరిగింది. అదేవిధంగా అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు మహాలక్ష్మి పథకం అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జగన్ రమేష్ లక్ష్మికాంతమ్మ పద్మ కొండ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది



మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త:

క్రీడలతో క్రీడాకారుల్లో దేహదారుఢ్యం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్‌రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నూకల నరేష్‌రెడ్డి జ్ఞాపకార్థం క్రీడలు నిర్వహించగా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఓడిన వారు గెలుపు కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, అంబరీష, వార్డు కౌన్సిలర్ శ్రీపాల్‌రెడ్డి, కొంపల్లి సురేందర్‌రెడ్డి, గుండగాని వెంకన్న, అలువాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు


## కాంగ్రెస్ లో చేరిన జేవిఆర్ఓసి కార్మికులు



సత్తుపల్లి జనవరి 22 ప్రభాత్ వా ర్త

జే వి ఆర్ ఓ సి లో పనిచేయు డి ఎల్ ఆర్ మహిళా కార్మికులు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆశీస్సులతో ఐఎన్టియూసీ ఫిట్ సెక్రెటరీ ఎన్ రామారావు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ లో జాయిన్ అవ్వడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము ఆ పార్టీలో చేరుతున్నట్లు మహిళా కార్మికులు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ చైర్మన్ శ్రీ ఆనంద్ బాబు. సత్తుపల్లి ఇన్చార్జి నరసింహారావు కోటేశ్వరరావు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మరియు ఐ ఎన్ టి సి బృందం హాజరు కావడం జరిగింది.

## సి.హెచ్.పి లో ప్రివేబిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలి



సత్తుపల్లి జనవరి 22 ప్రభాత వా ర్త

సింగరేణి స్థానిక సత్తుపల్లి లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి డి.జి.ఎం సోమశేఖర్ కి ప్రి వే బిన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రి వే బిన్ ఆపరేటర్ గా పదోన్నతి కల్పించాలని ఫిట్ సెక్రెటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు.సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో " ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది. కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి వ్యాగన్ లోడింగ్ చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కోరారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ప్రి వే బిన్ ఆపరేటర్ గా విధులు నిర్వహించే ఉద్యోగులకు "ప్రి వేబిన్ ఆపరేటర్" పోస్ట్ కి వీ.టి.సి, పంపించి శిక్షణ ఇప్పించి సి.ఓ.పి గా కాకుండా "ప్రివేబిన్ ఆపరేటర్"గా పరిగణించి వీరికి ఇచ్చిన సి.ఓ.పి కి బదులుగా "ప్రివే బిన్ ఆపరేటర్" డెసిగ్నేషన్ గా పదోన్నతి కల్పించాలని కోరారు. డీ.జీ.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు , పి.షణ్ముఖరావు , వినయ్ కుమార్ , సంతోష్ కుమార్ , నాగేందర్ , ఈశ్వర్ , నగేష్ ఇతర నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సాగర్ జలాలను విడుదల చేయాలి



తల్లాడ జనవరి 22 ప్రభాతవార్త

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో సిరిపురం మేజర్ కు సాగర్ నీళ్లని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి స్థానిక ఎన్ఎస్పి అధికారి గారికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ వారబందీ పద్ధతిలో పంటలు ఎండిపోతున్నాయని నీళ్లు వదిలిన సమయంలో కూడా తక్కువగా మోతాదు లో వదలడం వలన పొలాలకు నీళ్లు సరిగ్గా అందటం లేదని ఫలితంగా వరి మెట్టపైర్లు ఎండిపోతున్నాయి సాగర్ లో నిండుగా నీళ్లు ఉన్న అస్తవ్యస్తంగా ఉన్న ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని వెంటనే సంబంధిత అధికారులు వారబందీ పద్ధతిని ఎత్తివేసి విరామం లేకుండా నీళ్లను ఇచ్చి రైతుల పంటల కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణ కృష్ణయ్య సీనియర్ నాయకులు సాయన్న ప్రకాష్ రావు అయినాల రామలింగేశ్వర రావు పులి కృష్ణయ్య అనుమలు కృష్ణయ్య కర్లకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఈ తరానికి అసలైన వంగడం ఆది శ్రీ....

**.నూతన మిర్చి వంగడంతో రైతు ఇంట.. సిరుల పంట.**

**..ఆది శ్రీ వంగడంపై రైతులు సర్వత్రా సానుకూల స్పందన...**

**జనరల్ మేనేజర్ గోవింద్ వెల్లడి....**



తల్లాడ జనవరి 22, ప్రభాత వార్త.

... ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో గౌడ జానయ్య అనే రైతు అంకుర సీడ్స్ వారి ఆది శ్రీ అనే నూతన మేలు రకం వంగడం మిర్చి పంట సాగు చేశారు. బుధవారం ఆ కంపెనీ ప్రతినిధులు రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ క్షేత్ర ప్రదర్శనకు పరిసర ప్రాంత రైతులు సుమారు 450 మందికిపైగా పాల్గొన్నారు ఆ కంపెనీ ప్రతి నిధులు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనరల్ మేనేజర్ గోవింద్ మాట్లాడుతూ ఈ తరానికి అనువైన, అనుకూలమైన మిర్చి వంగడం ఆది శ్రీ మాత్రమేనని ఆయన తెలియజేశారు.ఈ కొత్త రకం వంగడం వాతావరణ ప్రతికూలతలను ఎక్కువ మొత్తంలో తట్టుకుని,ఎటువంటి చీడపీడల బారిన పడకుండా,నల్లి తదితర హానికర చీడల నుండి చాలా వరకు తట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ వంగడం దిగుబడి చాలా అధికంగా ఉందని రైతులు తెలియజేస్తున్నారని, మార్కెట్లో ఆది శ్రీ మిర్చి రకానికి ఎక్కువ ధర పలుకుతుందని,రైతుకు పెట్టుబడి ఖర్చును తగ్గించి, దిగుబడిని పెంచే ఏకైక వంగడం ఈ తరానికి ఒక్క ఆది శ్రీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కోటేశ్వరరావు,ఏరియా మేనేజర్ రామకృష్ణ డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ శ్రీనివాస ఏజెన్సీస్,భార్గవ్ సీడ్స్ ఖమ్మం.మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు...

# నిరంతర ప్రక్రియగా లబ్ధిదారుల ఎంపిక..

## ప్రత్యేకాధికారి రాంచందర్‌రావు

**కూసుమంచి, జనవరి 22 (ప్రభాతవార్త) :**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమబాధ్యత అని ఎంపీవో రాంచందర్‌రావు అన్నారు. మండలంలోని పాలేరు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేకాధికారిహోదాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ఆధారంగా అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో అనర్హులు ఎవరైనా జాబితాలో ఉంటే దాపరికం లేకుండా గ్రామస్తుల సమక్షంలోనే వారి వివరాలు తెలియజేయాలని కోరారు. ఇప్పుడు ప్రకటించే జాబితా తుది జాబితా కాదని, ఇప్పటికీ ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే వెంటనే గ్రామసభలో దరఖాస్తు చేసుకుంటే వారి



దరఖాస్తు పరిశీలించి అర్హులైతే వెంటనే నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు ఆందోళన చెందనవసరం లేదని ఇది కేవలం ప్రాథమిక జాబితాయేనని, తుది జాబితా కాదని తెలిపారు. గ్రామస్తులంతా అభిప్రాయం వ్యక్తం చేసిన తరువాతనే అర్హులైన వారినే ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలలోనే కాకుండా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజాపాలన సహాయకేంద్రాలు ఏర్పాటు చేశామని అక్కడ దరఖాస్తు సమర్పించినా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశం జనవరి 24వరకు ప్రభుత్వ కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోతో పాటు పంచాయతీ కార్యదర్శి హరీష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కే భవాని, ఏఈవో డీ మానస, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామస్తుల ఆందోళన..**

గ్రామంలో అనర్హులను ఎంపిక చేశారని, ఇందిరమ్మ కమిటీల పేరుతో అంతా అక్రమంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేర్లతో జాబితా వెలువరించారని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గ్రామసభను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీస్ సిబ్బంది, ఎంపీవో రాంచందర్‌రావులు సముదాయించి గ్రామస్తులను శాంతింపజేశారు. అనంతరం వాదోపవాదాలు మినహా గ్రామసభ సజావుగా సాగింది.

# నిజమైన అర్హుల ఎంపిక కోసమే గ్రామసభలు..

**కూసుమంచి, జనవరి 22 (ప్రభాతవార్త)**

ఇప్పటివరకు ప్రకటించిన జాబితా ప్రాథమికమైనదేనని, గ్రామసభల అనంతరం ప్రకటించే జాబితా తుది జాబితా అని కూసుమంచి మండల అధికారులు తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి, జీళ్లచెరువు, గోరీలపాడుతండా, రాజుపేట, మల్లేపల్లి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జీళ్లచెరువు రైతువేదికలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ అర్హులు ఎవరూకూడా ఆందోళన చెందనవసరం లేదని, ఒకవేళ ఇంకా దరఖాస్తు చేయని వారు ఎవరైనా ఉంటే, లేదా అర్హత ఉండి జాబితాలో పేరులేని వారు గ్రామసభలో సహాయకేంద్రాలు ఏర్పాటు చేశామని, తహసీల్దార్, ఎంపీడీవో



కార్యాలయాలలో ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు సమర్పిస్తే వాటిని పరిశీలించిన తరువాతనే తుది జాబితా తయారవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**రసాభాసగా కూసుమంచి గ్రామసభ..**

కూసుమంచి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నీరజ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అభ్యంతరాలు ఉంటే గ్రామసభలోనే తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా ప్రతిపక్షపార్టీల నాయకులు అనర్హుల పేర్లు జాబితాలో వచ్చాయని నిరసన వ్యక్తం చేయగా ప్రత్యేకాధికారి ఒక దశలో తుదిజాబితా విడుదలైన తరువాతనే గ్రామసభ నిర్వహిస్తామని తెలపగా, ప్రస్తుతం వచ్చిన జాబితా గ్రామస్తుల ముందర చదివి వినిపించాలని పట్టుబట్టడంతో ఎట్టకేలకు జాబితా చదివి వినిపించారు. అనంతరం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు, ఏఈవో పీ ప్రియాంక, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నీరజ, ప్రతిపక్షనాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి, నలగాటి నాగశ్వరరావు(నాగన్న), అర్వపల్లి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

**కూసుమంచి, జనవరి 22 (ప్రభాతవార్త)**

కూసుమంచి మండలంలోని అర్హత ఉన్న ప్రతిపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు చొరవచూపాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డిని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి కోరారు. బుధవారం కూసుమంచి గ్రామసభకు ప్రత్యేకాధికారిగా హాజరైన ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతిపేదకు న్యాయం జరగాలని, ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో అవకతవకలు ఉన్నాయని సూచించారు. వెంటనే అర్హులకే దక్కాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డులకోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హతను బట్టి మంజూరుచేయాలని కోరారు. ఆత్మీయభరోసా ఉపాధిహామీ పనికి లింక్ పెట్టకుండా షరతులు లేకుండా అందించాలని కోరారు. రైతులకు రుణమాఫీ, ఇంకా పింఛన్లపెంపు తదితర ఎన్నికల హామీలను వెంటనే అమలుచేయాలని



డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. అనధికారికంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రకటించిన ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి గ్రామసభ ద్వారా సంక్షేమ పథకాల అమలు కమిటీ లను ఎన్నుకోవాలని కోరారు. వినతి అంద జేసిన వారిలో ఉపేందర్‌రెడ్డితోపాటు గ్రామస్తులు అర్వపల్లి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం అభివృద్ధికి నిధుల మంజూరు..

**కూసుమంచి, జనవరి 22 (ప్రభాతవార్త)**

కూసుమంచి గ్రామంలో ఉన్న కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం గణపేశ్వరాలయం అభివృద్ధికోసం తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.3కోట్ల 33లక్షల 50వేలు మంజూరు చేసినట్లు ఆలయ ముఖ్యకార్యనిర్వహణ అధికారి కాముని శ్రీకాంత్, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి తెలిపారు. బుధవారం అలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు వివరాలు తెలియజేశారు. ఈనిధులను కల్యాణ మంటపం నిర్మాణానికి రూ.26లక్షలు, పాకశాల కోసం రూ.8.50లక్షలు, ఆఫీస్ రూం నిర్మాణానికి రూ.15.50లక్షలు, ఆలయం ఆర్చీగేట్ రూ.14.50లక్షలు, ప్రాకారం గోడ కోసం రూ.141లక్షలు, మండపం కోసం రూ.125 లక్షలు మంజూరుకు జీవో విడుదలైనట్లు వారు తెలిపారు. కాకతీయుల కాలంనాటి శివాలయంకు కాకతీయుల కళావైభవంకు దీటుగా ఆలయం



ఉండాలని నిధుల మంజూరుకు కృషిచేసిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పేరున అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# ప్రజలను దృష్టి మరల్చేందుకే ప్రభుత్వ గ్రామసభలు

## -సిపిఎం నేతలు గుడవర్తి, కేవి రామిరెడ్డి ధ్వజం



**నేలకొండపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తిగా చెల్లించకుండా, వరి ధాన్యం బోనస్ ఇవ్వకుండా రైతులను, ప్రజలను దృష్టి మరల్చేందుకే గ్రామసభలు ఏర్పాటు చేసి ందని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు పార్టీ నాయకుడు రచ్చ నర్సింహరావు అధ్యక్షతన సిపిఎం మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు కనీసం రూ.50వేలు కూడా రుణమాఫీ చేయలేదని, రూ.2లక్షల పైన వారికి అసలు రుణమాఫీ జరగలేదన్నారు. ఉపాధిహామీ పని దినాలను పరిగణ లోకి తీసుకోకుండా భూమిలేని నిరుపేదలు అందరికి ఇందిరమ్మ భరోసా పథకం క్రింద రూ.12వేలు ఆర్థిక సహయం అందచేయాలని వారు డిమాండ్ చేసారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్‌లో అర్హులేని వారి పేర్లు ప్రకటించడం అన్యాయమని, అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రాసాల కనకయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, డి.నర్సింహరావు, డి.సైదారావు, బలుసు ప్రమీల, ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, ఇంటూరి అశోక్, శీలం అప్పారావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులసంఘం మండల కమిటీ ఎన్నిక

**కూసుమంచి, జనవరి 22 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండల గ్రామీణవైద్యుల సంఘం మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కూసుమంచిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఇంటూరి నాగరాజుచౌదరి, ఎం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మండల అధ్యక్షునిగా వేల్పుల యాదగిరి (కూసుమంచి), ప్రధాన కార్యదర్శిగా బీ వెంకటరెడ్డి (జక్కేపల్లి), గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్, రవి (పాలేరు), ఉపాధ్యక్షులుగా హనుమంతరావు (పాలేరు), వీరభద్రం (జుజ్జులరావుపేట), సీహెచ్ వెంకన్న (నేలపట్ల), ఎం రామాచారి (జీళ్లచెరువు), కార్యదర్శులుగా మధు (మల్లేపల్లి), వీరస్వామి (కోక్యాతండ), పీ అంజయ్య (భగత్‌వీడుతండా), కోశాధికారిగా బాబూనాయక్ (కూసుమంచి), ఏ శంకర్, జీ మధు (కూసుమంచి) కే వెంకన్న (అగ్రహారం), ఎం వెంకటేశ్వర్లు (జీళ్లచెరువు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మురళి, ఉదయ్‌కుమార్, భద్రూనాయక్ (పీఎస్ఆర్), మహేష్, చంద్రశేఖర్ (ముత్యాలగూడెం), భద్రయ్య, కే వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సంఘం బలోపేతంకోసం పాటుపడుతామని, గ్రామీణవైద్యులపై జరిగే అఘాయిత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమిష్టిగా పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు పర్యావరణంపై అవగాహన అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధవారం నాడు భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సబ్బులు, ఇతర ద్రవాల తయారీపై నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ చిన్నతనం నుండి విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన అవసరమని, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా విద్యార్థులు అర్థం చేసుకొని పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని అన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే వివిధ అంశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా బాహ్యంగా జరిగే అనేక మార్పులను కూడా విద్యార్థులు గమనించాలని ఆయన సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సైతం ప్రకృతి పరంగా ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మానవుని




వికృత శ్రేష్టల వల్ల, స్వార్థం వల్ల ప్రకృతికి తీవ్ర విఘాతం ఏర్పడి వాతావరణం ఋతువుల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రకృతికి అనుగుణంగా మన విధివిధానాలలో మార్పులు చేసుకోవాలని, పాఠశాలల్లో, మనం నివసించే గృహాల్లో చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వర్క్ షాప్ లో నేర్చుకున్న అంశాలు అన్నీ కూడా తమ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు నేర్పించాలని సూచించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి సరస్వతి చలపతి రాజు మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపిక చేసిన 50 పాఠశాలలకు చెందిన బాలికలు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్ జి సి , ఏ సి ఓ. రాజశేఖర్ వర్క్ షాప్ లో జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల బాల బాలికలకు సబ్బులు, హ్యాండ్ వాష్ లిక్విడ్, డిష్ వాష్ లిక్విడ్ ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా టీ షర్ట్స్, టోపీలు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ , బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం వీర నాయక్, మండల విద్యాశాఖ అధికారిని టి. రమ, ఏసీఎంఒ రమణయ్య, జిల్లా ఎన్జీసి



కోఆర్డినేటర్ బి. సంపత్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# అడసర్లపాడుకు డిసిసిబి బ్రాంచ్ మంజూరు

## బ్రాంచ్ ఏర్పాటుకు ఆర్బిఐ అనుమతి

## మంత్రి తుమ్మలకు డిసిసిబి పాలకమండలి కృతజ్ఞతలు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి ఖమ్మం



జిల్లాలో కొత్తగా అడసర్లపాడు లో డి సి సి బి బ్రాంచ్ ఏర్పాటుకు ఆర్బిఐ అనుమతి ఇచ్చింది. త్వరలో అడసర్ల పాడులో డి సిసిబి నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయబోతున్నట్లు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల అడ స ర్లపాడు ప్రాంతంలో పర్యటించారని, ఆ సందర్భంలో ఆ ప్రాంత రైతులు అడసర్ల పాడులో డిసిసిబి బ్రాంచ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా ,ఆయన స్పందించి డిసిసిబిలో బ్రాంచ్ కోసం తీర్మానం చేసి పంపియమన్నారు. ఆ వెంటనే మంత్రి తుమ్మల ఆదేశానుసారం తీర్మానం చేసి పంపించామని అన్నారు . బ్రాంచి మంజూరు కోసం అటు ఆర్బిఐ, ఇటు నాబార్డ్ అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు చేయించారని దొండపాటి పేర్కొన్నారు. డిసిసిబి నూతన బ్రాంచ్ ను మంజూరు చేయించి రైతుల కోరికను తీర్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు డిసిసిబి పాలకమండలి పక్షాన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నామని దొండపాటి పేర్కొన్నారు. రైతుల మేలు కోసం వ్యవసాయ శాఖ మంత్రి చేస్తున్న కృషి ఎప్పటికీ రైతుల హృదయాల్లో నిలిచిపోతుందని, డిసిసిబి బ్యాంకు, సహకార వ్యవస్థ అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలకమైన , బలమైన పునాదులు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల జారీకి ప్రతిపాదనలను అందించాలి

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 22, ప్రభాత వార్త :

గణతంత్ర ది నోత్స వ వే డుకలకు పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ నెల 26న ని ర్వహించనున్న గణ తంత్ర ది నోత్స వ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




మాట్లాడుతూ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఫ్లాగ్ హోస్టింగ్ చేస్తారని అన్నారు. ఉదయం 9.00 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా జరిగే జిల్లా స్థాయి వేడుకలో జాతీయ సమైక్యతను తెలియజేస్తూ 3 కల్చరల్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి తెలిపారు. గణతంత్ర వేడుకల దయాస్, సీటింగ్ ఏర్పాట్లు పోలీస్ అధికారు లతో సమన్వయం చేసుకు ఓటూ పకడ్బందీగా చేయాలని ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా ని ర్వ వి ౦ చా ల ని అన్నారు. జనవరి 26 నుంచి నూతనంగా ప్రారంభమయ్యే పథకాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు అవసరమైన మేర త్రాగునీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర దినోత్స వ వేడుకలలో సాంస్క ృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ,



జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి చొరవ తీసుకుంటాం

## క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం జనవరి 22 ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిబ్బంది సంక్షేమానికి చొరవ తీసుకుంటామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు బుధవారం ఖమ్మం నగరంలోని పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 20 25 సంవత్సరపు క్యాలెండర్ ను బుధవారం ఆయన ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు విధి నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వారికి వారి కుటుంబాల సంక్షేమ విషయాల్లో అవసరమైన చర్యలు తీసుకోవడంలో సహకారం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఏసోబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం వెంకటేశ్వర్లు మోహన్ రావు పంతులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎన్బీఎన్ క్రికెట్ లీగ్ బ్రోచర్ ఆవిష్కరణ

## -ఆవిష్కరించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::




ఏజెన్సీ లోని యువత క్రీడలలో రాణించినప్పుడే గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డీఎన్బీఎల్(దబ్బనూతుల) క్రికెట్ ప్రీమియర్ మినీ ఐపీఎల్ క్రికెట్ పోటీల బ్రోచర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలను సజావుగా నిర్వహించాలని క్రికెట్ పోటీలకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు తోట రమేష్ మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలుపొందిన టీమ్ కు రూ.30,116,షిల్డ్‌లను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డా. తెల్లం. వెంకట్రావ్, అలాగే రెండవ బహుమతి గెలిచినా టీమ్ కు రూ.20,116మరియు షిల్డ్‌ను తెలంగాణ రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పన్సర్ చేస్తున్నారని తెలియజేశారు. దుమ్ముగూడెం మాజీ జెడ్పిటిసి అన్నె సత్యనారాయణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరావు, వెంకట్ రెడ్డి, పిసోడి రాజు, సొందే రమేష్, నాగరాజు,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీయూ డబ్ల్యూ జె (ఐజేయు) డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రభాతవార్త

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, జిల్లా



అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాలేజీ అభివృద్ధి పనులకు పిఆర్టియు ఆర్థిక సహాయం

కారేపల్లి,జనవరి 22 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షల సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు.వార్షిక పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు.క్రమశిక్షణతో చదివితే సాధించలేనిది ఏమీలేదని,చదువు ఒక్కటే వ్యక్తిని ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుందని ఆయన అన్నారు.కళాశాల అభివృద్ధి కొరకై10వేల రూ.ల చెక్కును కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల కార్యదర్శి మంగిలాల్,జిల్లా భాద్యులు,కళాశాల అధ్యాపకులు పి.సుధారాణి,తమ్మిశెట్టి శ్రీనివాస్, కొండపల్లి శేషు ప్రసాద్,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ రైతుకి రూ.2లక్షల రుణమాఫీ జరగాలి



ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

అర్హులైన ప్రతీ ఒక్క రైతుకి రూ.2లక్షల రుణమాఫీ జరగాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బ్యాంక్ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రం ములకలపల్లిలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లను ఎమ్మెల్యే జారె సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్‌ల ద్వారా మండలంలో ఇప్పటివ రకూ రూ.2లక్షల లోపు రైతు రుణమాఫీ వివరాలు, ఇంకా అర్హత ఉండి రుణమాఫీ కాని రైతుల వివరాలు పరిశీలించారు. సాంకేతిక సమస్యలన వలన ఇంకా మాఫీ కాని రైతులకు ప్రత్యేక చొరవ తీసుకొని మాఫీ జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జారె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారె



ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

ములకలపల్లి మండలంలో జరుగుతున్న కాంగ్రెస్ ప్రజాపాలన గ్రామ సభలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి పేద ప్రజలకు అందించే నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారుల ఎంపిక కోసం ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభలు జరుగుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. అధికారులు కూడా సమన్వయంతో అర్హులను ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో అధికారుల తీరును నిరశిస్తూ రాస్తారోకో



ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

తూతూ మంత్రంగా గ్రామ సభలు నిర్వహిస్తూ అధికార పార్టీనాయకులు సూచించిన పేర్లు అర్హులుగా గుర్తించడం ప్రజాపాలన కాదని సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ పేర్కొన్నారు. గ్రామ సభలో అధికారుల తీరును నిరశిస్తూ బుధవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని మాదారంలో జరిగిన గ్రామ సభలో అధికారులు నిజమైన అర్హులను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకులు సూచించిన వారిపేర్లు ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులను ప్రకటించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు ఉపాధి పనికి లింకు పెట్టవద్దని, ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి ప్రజల సమక్షంలో కొత్త కొమిటీని ఎంపిక చేయాలని ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం దాటవేయడంపై తాము రాస్తారోకో చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబబు, ఊకంటి రవికుమార్, కురం ప్రభాకర్, వినోద్, రమణ, మంగపతి, రాము, చిట్టెమ్మ, కందుకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందొద్దు, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి :

### గ్రామసభల వద్ద నాయక్ హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు

బోనకల్: ప్రభాతవార్త,,

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. పథకాలలో అర్హులందరినీ పారదర్శకంగా ఎంపిక చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఉందని, అసత్యాలకు, అపార్థాలకు, అపోహలకు తావునివ్వకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై కొందరు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని. ఇలాంటివారు వేరే విషయాల్లో రాజకీయం చేసుకోవాలి కానీ ఏళ్ల తరబడి సొంతింటి కోసం, రేషన్ కార్డుల కోసం, సంక్షేమ పథకాల కోసం ఎన్నో కలలు కంటున్నా పేదల ఆశలపై నీళ్లు చల్లొద్దని హితువు పలికారు. గ్రామసభ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా పేదలకు అందుబాటులో ఉండాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని నాయక్ భరోసా ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా సైనికుల ఎక్కడికక్కడ దరఖాస్తుదారులకు సహాయపడాలని కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులందరికీ ఇల్లు ఇస్తుంది ఎవరు అధైర్య పడద్దని భరోసానిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ సీతారాంపురం నూతన కమిటీ ఎన్నిక



ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి అంజుమ్, కార్యదర్శిగా గు ర్రం కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ రవి, పి ప్రసాద్, కరుటూరి కృష్ణ, దుబ్బ సురేష్, కోంద్రు భాస్కర్, బూరుగుపల్లి పద్మశ్రీ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి

## సొసైటీ చైర్మన్ దుగ్గినేని

కారేపల్లి, జనవరి22 ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని కారేపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు భానోత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన అనేకమంది పేర్లు రాలేదని తమ దృష్టికి వచ్చిందని, వారందరూ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు. గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పథకం వర్తింపజేసేలా ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. పార్టీ చూసి సంక్షేమ పథకాలు వర్తింపజేసే నైజం కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదన్నారు. ప్రజా పాలన ఏంటో సంవత్సర కాలంలోనే అనేక పథకాలను పారదర్శకంగా ప్రజలకు దరి చేర్చి చూపించిందన్నారు. పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, ఒక గ్రామ సభతో ముగిసే విషయం కాదని ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలలో అధికారులకు సహకరించి అర్హులైన వారందరూ లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగండ్ల జగన్, మండల నాయకులు గుండ్ల జగన్నాథం, అజ్మీర్ ఈర్యా, వాంకుడోత్ బధ్యానాయక్, వాంకుడోత్ నరేష్, కుమ్మరికుంట్ల ఉపేందర్, బానోత్ పవన్, బోడ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.